మానేటి

maaneti.in

తెలుగు దినపత్రిక – ప్రతి అక్షరం ప్రగతి కోసం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక: 96 ఎడిటర్: మానేటి అశోక్‌రెడ్డి ఆదివారం 22 నవంబర్ 2026 పేజిలు :8 వెల:రూ.4/-

పెద్దపల్లి ప్రాంతంలో ఏ యువతీ యువకుడికి ఉద్యోగం వచ్చినా మా కుటుంబ సభ్యులకు వచ్చినంత సంతోషంగా భావిస్తాను



2 లో..

రైతులకు ఫామ్ పాండ్‌పై అవగాహన



6 లో..

రేవంత్ సర్కార్ కొత్త గైడ్‌లైన్స్...

ఇందిరమ్మ బీమా పథకం వీరికే మాత్రమే..

తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ బిగ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేటలో జరిగిన బహిరంగ సభలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ రోజు నుంచి ఈ స్కీములో చేరేందుకు అర్హుల నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో నమోదుకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎవరెవరు అర్హులనే విషయాలతో పాటు ఎలా నమోదు చేసుకోవాలనేది ఈ గైడ్‌లైన్స్‌లో పొందుపర్చింది. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఇప్పటికే అమలవుతున్న బీమా పథకాల్లో లేనివారు మాత్రమే నమోదు చేసుకోవాలని సూచించింది. దాదాపు కోటి కుటుంబాలకు బీమా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ జరగనుంది.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం గైడ్ లైన్స్ ఇవిగో..

-మీరు ఏ ప్రాంతంలో ఉన్నా సరే సమీపంలోని ఏదైనా నమోదు కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవచ్చు-కుటుంబంలో ఒక్కరు మాత్రమే నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కుటుంబ పెద్ద లేదా కుటుంబంలో ఆదాయం సంపాదిస్తున్నవారు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి-ఎవరి పేరు మీద అయితే బీమా పొందాలనుకుంటున్నారో ఆ వ్యక్తి స్వయంగా రిజిస్ట్రేషన్ కేంద్రానికి వెళ్లి నామినీ వివరాలు అందించాలి-ఇద్దరు నామినీల వివరాలు ఇస్తుంటే ఎవరికి ఎంత నిష్పత్తిలో నగదు ఇవ్వాలనేది పొందుపర్చాలి-అనారోగ్యంతో శిబిరానికి రాలేనివాళ్లు లేదా దివ్యాంగుల కోసం శిబిరం ఇంచార్జ్ నేరుగా ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేస్తారువయస్సు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలివయస్సుకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారు-పుట్టిన తేదీలో తప్పుగా ఉంటే మీ ఆధార్‌లో అప్డేట్ చేయించుకున్న తర్వాత ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవాలి-ప్రభుత్వ రూపొందించిన ప్రత్యేక వెబ్‌సైట్, యాప్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ జరుగుతుంది-ఆధార్, రేషన్, మొబైల్ ఫోన్ తీసుకెళ్లాలి-ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ వెరిఫికేషన్ తప్పనిసరి-రేషన్ కార్డుల్లోని వివరాలను ప్రభుత్వ వద్ద డేటాతో పోల్చి కుటుంబసభ్యుల వివరాలను నిర్ధారిస్తారు-నామినీ మైనర్ అయితే మేజర్ లేదా సంరక్షుడి వివరాలు ఇవ్వాలి-భవిష్యత్తులో నామినీ మరణించినా లేదా నామినీని మార్చుకోవాలన్నా వెసులుబాటు ఉంటుంది-రేషన్ కార్డు నెంబర్‌నే ఈ పథకం దరఖాస్తు సంఖ్యగా ఉంటుంది-రేషన్ కార్డులకు కేవైసీ పూర్తి చేయనివారు ముందుగా కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి-పాలసీ ప్రారంభమైన దగ్గర నుంచి గడువు ముగిసే వరకు బీమా రక్షణ ఉంటుంది-ప్రస్తుతం 58 ఏళ్ల వయస్సు ఉండి దరఖాస్తు చేసుకున్నా.. 59 ఏళ్ల వయస్సు వరకు బీమా వర్తిస్తుంది

యువతను కాపాడుకోవాలి..

డ్రగ్స్ వెనుక విదేశీ కుట్రలు.. కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు!



దేశ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక కార్యాచరణ చేపట్టిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2029 నాటికి భారతదేశాన్ని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. యువత దేశానికి అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.

హైదరాబాద్: దేశ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక కార్యాచరణ చేపట్టిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2029 నాటికి భారతదేశాన్ని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. యువత దేశానికి అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'డ్రగ్ ఫ్రీ ఇండియా' మెగా సదస్సుకు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ యువతను మాదకద్రవ్యాల ఉచ్చులోకి నెట్టేందుకు విదేశీ శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. డ్రగ్స్ ప్రభావంతో యువత తమ విచక్షణ కోల్పోయి ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పంజాబ్‌లో మాదకద్రవ్యాల సమస్య తీవ్ర నష్టాన్ని కలిగించిందని, ఇప్పుడు హైదరాబాద్‌లోనూ డ్రగ్స్ విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయని కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో మూతపడిన కొన్ని కంపెనీల్లో డ్రగ్స్ తయారీ జరుగుతోందని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పులపైనే గంజాయి మొక్కలు పెంచుతున్నారని ఆరోపించారు. ఈ అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ఐటీ నిపుణులు, విద్యావంతులు, మేధావులు, యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేవలం ప్రభుత్వాలు, పోలీసుల వల్లే ఈ సమస్యను పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తును కాపాడటమే డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ప్రధాన లక్ష్యమని, 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా కృషి చేయాలని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

తొలిసారిగా భారత్ పర్యటనకు నేపాల్ ప్రధాని బాలేంద్ర షా..

ప్రధాని మోదీతో కీలక భేటీ..!



భారత్, నేపాల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకోనుంది. నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం నవంబర్ 22, 23 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టనున్నారు. ఈ ఏడాది మార్చిలో నేపాల్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాలేంద్ర షా భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

తొలిసారిగా భారత్ పర్యటనకు నేపాల్ ప్రధాని బాలేంద్ర షా.. ప్రధాని మోదీతో కీలక భేటీ..!

న్యూఢిల్లీ: భారత్, నేపాల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకోనుంది. నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం నవంబర్ 22, 23 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టనున్నారు. ఈ ఏడాది మార్చిలో నేపాల్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాలేంద్ర షా భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఇంధనం, మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, సాంకేతికత వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి.

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు.. కీలక ఒప్పందాలపై ఆసక్తి!

బాలేంద్ర షా పర్యటనలో ప్రధాన ఘట్టం భారత ప్రధాని నరేంద్ర మోదీతో జరిగే ద్వైపాక్షిక సమావేశం. నవంబర్ 23న న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఇరు దేశాల ప్రధానులు సమావేశమవుతారు. భారత్-నేపాల్ సంబంధాల పూర్తి స్థాయి అంశాలను సమీక్షించడంతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై పరస్పరం అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, అభివృద్ధి భాగస్వామ్యం, ఇంధనం, జలవనరులు, రైల్వేలు, రోడ్డు మార్గాలు, విమానయాన అనుసంధానం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, సాంకేతికత, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, క్రీడా రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలపైనా చర్చించనున్నారు. చర్చల అనంతరం ఇరు దేశాల మధ్య పలు అవగాహన ఒప్పందాలు (వీశీఖం), ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన పత్రాల మార్పిడి జరగనుంది. అనంతరం మోదీ, బాలేంద్ర షా సంయుక్తంగా మీడియాను ఉద్దేశించి మాట్లాడనున్నారు.

మిగతా 8 లో..

ఇటలీ నేత వోట్ చోర్ నినాదంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి,

ప్రధాని మోదీపై తీవ్ర ఆరోపణలు

ఇటలీ నేత జియాకోమో ఫిలిబెక్ 'వోట్ చోర్, గద్దీ ఛోడ్' నినాదంపై ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్ వేదికగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, సమర్థించారు.

హైదరాబాద్: భారత్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న ఇటలీ నేత జియాకోమో ఫిలిబెక్ చేసిన 'వోట్ చోర్, గద్దీ ఛోడ్' నినాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎన్నికల కమిషన్‌తో పాటు మతాన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ, దీఙీూపై ఆయన ఆరోపణలు గుప్పించారు. ూూదీూ చీవఽం నిర్వహించిన 'సదరన్ రైజింగ్ సమిట్'లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో పేదల ఓటు హక్కును కేంద్ర ప్రభుత్వం లాక్కుంటుందని, ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) అంశాన్ని ఆయన ప్రస్తావించారు. దీఙీూ ధనవంతులకు ఓటు హక్కు ఇవ్వాలని కోరుకుంటోందని, మరోవైపు పేదల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వాన్ని ఎవరు నడపాలో రాజులు నిర్ణయించరని భారత చరిత్ర చెబుతోందన్నారు. అందుకే దేశ పౌరులకు ఓటు హక్కు ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వం ఎవరిది అవుతుందో, దేశాన్ని ఎవరు నడుపుతారో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. 2014లో ముఖ్యమంత్రి నుంచి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని అన్నారు. ఆ తర్వాత మొదట జుణ, జదీ×లను ఉపయోగించారని ఆరోపించారు. ఆ తరువాత భాష, కులం పేరుతో ప్రజలను విభజించడానికి ప్రయత్నించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

అయితే ఇప్పుడు ప్రజలు అలాంటి మాటలు వినడం మానేశారని, భయపడటం కూడా ఆపేశారని రేవంత్ రెడ్డి అన్నారు. జంతర్-మంతర్ వద్ద జరిగిన ఆందోళనలను ప్రస్తావిస్తూ, బాధితులు, దళితులు, పేదలు, ఆదివాసీలు, మహిళలకు ఓటు హక్కు లభిస్తే తాము ఎన్నికల్లో ఓడిపోవచ్చని ప్రధాని మోదీకి అర్థమైందని అన్నారు. అందుకే రెండు రకాల ప్రజలను తయారు చేస్తున్నారని చెప్పారు. ధనవంతులకు ఓటు హక్కు ఇస్తున్నారని, పేదల పేర్లను తొలగిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ప్రధానమంత్రి మోదీ విదేశీ పర్యటనలో భాగంగా అమెరికా సహా ప్రపంచంలోని ఏ దేశానికైనా వెళ్లి అక్కడ భారత్ గురించి మాట్లాడతారని.. అదేవిధంగా ఓ విదేశీయుడు భారత పర్యటనలో మన ప్రజాస్వామ్యానికి సంబంధించిన అంశాలను లేవనెత్తితే దానిపై అభ్యంతరం ఎందుకు ఉండాలని ప్రశ్నించారు.

కరీంనగర్‌లో వైద్యం ఖరీదైందా?

రోగి ప్రాణం కంటే డబ్బే ముఖ్యమైందా?



కరీంనగర్ బ్యూరో,కదిరె స్వామి,మానేటి న్యూస్,నవంబర్ 21, సామాన్యుడికి జబ్బు వస్తే ఇప్పుడు మొదట గుర్తుకొచ్చేది ఆసుపత్రి కాదు.. వైద్యానికి అయ్యే ఖర్చు! జ్వరం వచ్చినా, చిన్న అనారోగ్యం చేసినా ప్రైవేట్ ఆసుపత్రి గడప తొక్కితే జేబు ఖాళీ అవుతుందనే భయం ప్రజలను వెంటాడుతోంది. వైద్యం చేయించుకోవడానికి అప్పులు చేయడం, బంగారం తాకట్టు పెట్టడం, అవసరమైతే ఆస్తులు అమ్ముకోవడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు తప్పని పరిస్థితిగా మారుతోంది. కొన్ని ఆసుపత్రుల్లో అవసరానికి మించి పరీక్షలు రాస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చికిత్స ప్రారంభించే ముందే ఖర్చు వివరాలు స్పష్టంగా చెప్పకుండా, చివరలో భారీ బిల్లులు చేతిలో పెడుతున్నారనే ఫిర్యాదులున్నాయి. చిన్న సమస్యకే పెద్ద చికిత్సలు సూచిస్తున్నారా అనే అనుమానాలు రోగుల్లో పెరుగుతున్నాయి. అవసరం లేని శస్త్రచికిత్సలు చేస్తున్నారనే ఆరోపణలపైనా వైద్యశాఖ విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ప్రసవం కోసం వెళ్లిన గర్భిణుల కుటుంబాలు కూడా అదనపు ఖర్చులతో

మిగతా 8 లో..



మిగతా 8 లో..

పెద్దపల్లి ప్రాంతంలో ఏ యువతీ యువకుడికి ఉద్యోగం వచ్చినా

మా కుటుంబ సభ్యులకు వచ్చినంత సంతోషంగా భావిస్తాను

ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 45 కంపెనీలతో భారీ మెగా జాబ్ మేళా

పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి





పెద్దపల్లి, నవంబర్ 21 మానేటి న్యూస్/

పెద్దపల్లి ప్రాంతంలో ఏ యువతీ యువకుడికి ఉద్యోగం వచ్చినా తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగం వచ్చినంత సంతోషంగా భావిస్తామని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీ దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాలో 45 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా, సుమారు 1000 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాల కోసం హాజరయ్యారు.

ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గంలోని యువతీ యువకులందరినీ తమ కుటుంబ సభ్యులుగానే భావిస్తామని, ప్రతి ఇంట్లో ఒకరికి ఉద్యోగం లభించినా ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని పేర్కొన్నారు. యువత ఉద్యోగాల్లో స్థిరపడితే వారి కుటుంబాలతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.వేల మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని, యువత ప్రారంభంలో చిన్న ఉద్యోగం వచ్చిందని నిరుత్సాహపడకుండా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి చిన్న ఉద్యోగమే రేపటి గొప్ప భవిష్యత్తుకు పునాది అవుతుందని చెప్పారు. ఉద్యోగంలో పొందే అనుభవం, నేర్చుకునే నైపుణ్యాలు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగడానికి దోహదపడతాయని వివరించారు. ఉద్యోగం అనేది కేవలం పురుషులకే పరిమితం కాదని, స్త్రీ పురుషులిద్దరూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.

ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్య అత్యంత కీలకమని, నాణ్యమైన విద్యతోనే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సైతం ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల్లో చదువుకున్న వేలాది మంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి తమ తల్లిదండ్రులకు, పెద్దపల్లి ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తున్నారని తెలిపారు. అనేక మంది పూర్వ విద్యార్థులు అమెరికా, యూరప్ వంటి దేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడటం గర్వకారణమన్నారు.

గతంలో పోలీస్, పారామిలటరీ తదితర ఉద్యోగాల కోసం యువతకు ప్రత్యేక శిక్షణ ఇప్పించడం ద్వారా వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులకే కాకుండా పెద్దపల్లి నియోజకవర్గంలోని ఏ కళాశాలలో, ఏ ప్రాంతంలో చదువుకున్న వారికైనా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రముఖ కంపెనీలను నేరుగా పెద్దపల్లికే తీసుకురావడం ద్వారా వారికి మంచి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ జాబ్ మేళాలో సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, ఫార్మా, మేనేజ్‌మెంట్ తదితర రంగాలకు చెందిన 45 కంపెనీలు పాల్గొనడం అభినందనీయమన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, డిప్లొమా తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు వారి అర్హతలు, నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కంపెనీలు ముందుకు రావడం సంతోషకరమన్నారు.

పెద్దపల్లి ప్రాంతంలోని ప్రతి విద్యార్థి చదువులో రాణించి, ఉద్యోగాన్ని సాధించి, తమ కుటుంబానికి అండగా నిలవాలన్నదే తమ సంకల్పమని దాసరి మనోహర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. యువత భవిష్యత్తు కోసం ట్రినిటీ విద్యాసంస్థల ద్వారా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వూట్ల అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎస్ఆర్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సమ్మయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ రాజిరెడ్డి, చొప్పరి వంశీ, వివిధ విభాగాల అధిపతులు స్వాతి, ప్రభాకర్, లక్ష్మి, వంశీ, డాక్టర్ ఆరిఫ్, నరేందర్, విజయ్, వివిధ కంపెనీల హెచ్ఆర్ మేనేజర్లు, కంపెనీల ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, వారిని ఉన్నత స్థాయిలో నిలబెట్టడమే ట్రినిటీ విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలి!

నెలకు రూ.10 వేల జీవనభృతి అందించాలి.. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ.. మత్స్యకారులకు శుభాకాంక్షలు



పెద్దపల్లి, నవంబర్ 21 (మానేటి న్యూస్)

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు, వారికి నెలకు రూ. 10 వేల జీవనభృతి అందించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు సిరవేన స్వప్న ముదిరాజ్ ఆధ్వర్యంలో మత్స్యకారుల వేడుకలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మత్స్యకారుల సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడుతూ మత్స్యకారుల వృత్తికి భరోసా కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి, మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని సూచించారు. అలా సాధ్యం కాని పక్షంలో మత్స్యకారుల సొసైటీలకు నేరుగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రతి మత్స్యకారుల సహకార సంఘానికి ప్రత్యేక భవనం నిర్మించాలని, చేపల వేట సమయంలో ప్రమాదాలు, వరదల కారణంగా ప్రాణాలు కోల్పోతున్న మత్స్యకారుల కుటుంబాలకు తగిన ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.మత్స్యకారులకు నెలకు రూ.10 వేల జీవనభృతి అందించడంతో పాటు, వారి పిల్లల విద్య, కుటుంబాల ఆర్థిక భద్రత, వృత్తి అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పోతరవేణి క్రాంతి ముదిరాజ్, ప్రగతి మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు నూనె రాజేష్ రాజేశ్వర్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సరోజన ముదిరాజ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండు రాజు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ ముదిరాజ్, సుంకరి పోతన ముదిరాజ్, మంథని కార్పొరేటర్ సాగర్ల వాసవి ముదిరాజ్, గడ్డం లక్ష్మీ ముదిరాజ్, కలవేని రవి ముదిరాజ్, ప్రగతి మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కారుపాకల రమేష్ ముదిరాజ్, కలవైన సతీష్ కుమార్ ముదిరాజ్, మౌటం మల్లికార్జున్ ముదిరాజ్, మౌటం శ్రీకాంత్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, కిరణ్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బరువు తగ్గాలంటే రోజూ ఎన్ని అడుగులు నడవాలి?

బరువు తగ్గాలనుకునే వారు జిమ్‌కు వెళ్లడం, కఠినమైన వ్యాయామాలు చేయడం మాత్రమే కాకుండా నడకపై కూడా దృష్టి పెడుతున్నారు. ప్రతిరోజూ కొంత సమయం నడవడం వల్ల శరీరానికి వ్యాయామం అందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది. అయితే రోజూ ఎన్ని అడుగులు నడిస్తే బరువు తగ్గుతారు? 5 వేల అడుగులా, 8 వేల అడుగులా లేదా 10 వేల అడుగులా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ముఖ్యంగా ఉద్యోగాలు చేసేవారు, ఇంటి పనులతో బిజీగా ఉండేవారు రోజులో ఎన్ని అడుగులు నడవాలో తెలుసుకోవాలనుకుంటారు.బరువు తగ్గేందుకు నడక ఎంత ముఖ్యమో, దానిని ఏ విధంగా కొనసాగించాలనేది కూడా అంతే ముఖ్యం. రోజూ ఒకేసారి ఎక్కువ దూరం నడవలేకపోయినా, చిన్న చిన్న నడకలను రోజువారీ పనుల్లో భాగం చేసుకోవచ్చు. నడక వల్ల కేలరీలు ఖర్చవుతాయి. శరీర చురుకుదనం పెరుగుతుంది. అయితే కేవలం అడుగుల సంఖ్యను మాత్రమే లక్ష్యంగా పెట్టుకోవడం కాకుండా, నడక వేగం, ఆహారపు అలవాట్లు, శరీర పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

రోజూ ఎన్ని అడుగులు నడిస్తే బరువు తగ్గుతారు?

బరువు తగ్గాలనుకునే వారు రోజుకు 7,000 నుంచి 10,000 అడుగులు నడవడాన్ని ఒక లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అయితే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 10 వేల అడుగులు నడవాలనే నియమం లేదు. మీ వయస్సు, బరువు, ఆరోగ్య పరిస్థితి, శారీరక సామర్థ్యాన్ని బట్టి నడక లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. రోజూ తక్కువ అడుగులు నడిచేవారు మొదట తమ ప్రస్తుత స్థాయిని తెలుసుకుని, క్రమంగా అడుగుల సంఖ్యను పెంచుకోవడం మంచిది.

రోజుకు 5 వేల అడుగులు నడిచే వారు ఒక్కసారిగా 10 వేల అడుగులకు చేరుకోవడానికి ప్రయత్నించకుండా, వారానికి కొద్దికొద్దిగా అడుగుల సంఖ్యను పెంచుకోవచ్చు. ఇలా చేయడం వల్ల శరీరం కొత్త వ్యాయామ అలవాటుకు అలవాటు పడుతుంది. కాళ్ల నొప్పులు, అలసట వంటి సమస్యలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

దాదర్' రైల్వే స్టేషన్ ఇక 'చైత్యభూమి'

అంబేద్కర్ మహాపరినిర్వాణ దినోత్సవానికి ముందు మహారాష్ట్ర సర్కారు ప్రకటన

పేరు మార్పునకు సూత్రప్రాయ ఆమోదం

ముంబయి మానేటి న్యూస్ నవంబర్ 21/



మహారాష్ట్రలోని ముంబయి దాదర్ రైల్వే స్టేషన్ పేరు త్వరలో మారనుంది. ఆ స్టేషన్‌కు చైత్యభూమిగా పేరు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. బుధవారం ఈ విషయాన్ని ప్రకటించింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహాపరినిర్వాణ దినోత్సవం (వర్ధంతి) డిసెంబర్ 6న జరగ నున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంబేద్కర్ అంత్యక్రియలు జరిగిన ప్రదేశమే చైత్యభూమి. ముంబయిలోని దాదర్‌లో ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుతం ఆయన స్మారక స్థలంగా కొనసాగుతోంది. ప్రతి ఏడాది డిసెంబర్ 6న దేశవ్యా ప్తంగా లక్షలాది మంది అంబేద్కర్ అనుచరులు ఇక్కడికి చేరుకుని నివాళులర్పిస్తారు. ఈ నేపథ్యంలో దాదర్ రైల్వే స్టేషన్‌కు చైత్యభూమి పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిసెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే మహా రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల్లో ఈ పేరు మార్పు నిర్ణయాన్ని అధికారికంగా ఖరారు చేయనున్నారు.

స్మారక నిర్మాణానికి అదనపు నిధులు

చైత్యభూమికి సమీపంలోని ఇందు మిల్ ప్రాంగణంలో నిర్మిస్తున్న అంబేద్కర్ స్మారక పనులను వేగవంతం చేసేందుకు అదనపు నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, చైత్యభూమి పరిసర ప్రాంతాల్లో ధర్నాలు, నిరసనలు, ప్రదర్శనలు, ర్యాలీలను నిషేధించాలని ముఖ్యమంత్రి ఫడ్నవీస్ అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 6న అంబేద్కర్ మహాపరినిర్వాణ దినోత్సవం సందర్భంగా చైత్యభూమి, శివాజీ పార్కు ప్రాంతాలకు సుమారు 15 లక్షల మంది వస్తారని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రజాసంబంధాల విభాగం అంచనా వేసింది. ముంబయిలోని మరో ఎనిమిది రైల్వే స్టేషన్ల పేర్లను మార్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం 2024లోనే సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. తాజాగా దాదర్ స్టేషన్ పేరు మార్పు నిర్ణయం కూడా ఆ జాబితాలో చేరింది.

రక్తం పెరిగి శరీరం బలంగా మారిపోద్ది..

మటన్‌లోని ఈ పార్ట్ వారానికి ఒకసారి తినండి చాలు..

మటన్ లివర్ పోషకాలతో నిండిన ఆహారం. ఇందులో ఐరన్, విటమిన్ బి12, విటమిన్ ఎ, ప్రోటీన్, ఫోలేట్ వంటి కీలక పోషకాలు లభిస్తాయి. ఇవి ఎర్ర రక్తకణాల తయారీకి, కంటి చూపు, నాడీ వ్యవస్థ పనితీరుకు తోడ్పడతాయి. అయితే ఇందులో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఎంత మోతాదులో తినాలి? ఎవరు జాగ్రత్తపడాలో తెలుసుకోండి.

మాంసాహార ప్రియుల ఇళ్లలో ఘుమఘుమలాడే వంటకాల సందడి మొదలవుతుంది. చికెన్, మటన్ తో పాటు చేపలు, రొయ్యలు వంటి రకరకాల రుచులపై అందరూ దృష్టి సారిస్తారు. వాస్తవానికి మేక పార్ట్స్ కు మంచి గిరాకీ ఉంటుంది. చాలామంది మటన్ లివర్ తిల్లి, తలకాయ, కాళ్లు, బోటి ఇలా ఎన్నో రకాల భాగాలను ఇష్టంగా తింటారు. వీటన్నింటి మధ్య భిన్నమైన రుచితో, అపారమైన పోషకాల గనిగా నిలిచేది మటన్ లివర్.. శరీరానికి అవసరమైన సూక్ష్మ పోషకాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయని.. శరీరాన్ని బలంగా మార్చుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

మటన్ లివర్ తినడం వల్ల శరీరానికి అందే పోషకాలు

రక్తవృద్ధి -- చురుకుదనం: ఇందులో ఇనుము (ఐరన్) సమృద్ధిగా లభిస్తుంది. రక్తహీనతతో బాధపడేవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది.. తద్వారా నిస్సత్తువ, నీరసం తగ్గి శరీరం ఉత్సాహంగా పనిచేస్తుంది. అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్లు కణజాలాల పునరుద్ధరణకు, జీవక్రియల సజావుగా సాగడానికి తోడ్పడతాయి.

కంటిచూపు, నాడీ వ్యవస్థకు రక్షణ: విటమిన్-ఎ కంటి చూపును పదునుదేర్చడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. విటమిన్-బి12 ఎర్ర రక్తకణాల తయారీకి, నాడీ వ్యవస్థ పనితీరుకు అండగా నిలిచి మెద, భుజాల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులోని కాపర్ ఆహారం ద్వారా లభించే ఐరన్‌ను శరీరం సులభంగా గ్రహించేలా సహకరిస్తుంది.

మెదడు చురుకుదనం -- గర్భిణులకు మేలు: కోలిన్, విటమిన్-బి9 (ఫోలేట్) జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను పెంచి ఒత్తిడిని తగ్గిస్తాయి. గర్భిణులకు ఫోలేట్ ఎంతో ఉపయోగకరం.. పిండం ఎదుగుదలకు, పుట్టుకతో వచ్చే లోపాలను నివారించడానికి ఇది దోహదం చేస్తుంది.

ఎంత మోతాదులో తీసుకోవాలి? ఎవరు జాగ్రత్తపడాలి?

పోషకాలు అధికంగా ఉన్నాయని ఎక్కువ మొత్తంలో తినడం శ్రేయస్కరం కాదు. వారానికి ఒకసారి మాత్రమే తినాలని, ప్రతిసారీ 100 గ్రాముల పరిమితిని మించకూడదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా గౌట్ -- కీళ్ల వాపు సంబంధిత సమస్య, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిది. మటన్ లివర్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. గర్భిణులు దీన్ని తినే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. సరైన పరిమితిలో, క్రమబద్ధంగా తీసుకున్నప్పుడే మటన్ లివర్ అసలైన ఆరోగ్య వరంలా పనిచేస్తుంది.



మహా పాదయాత్రను జయప్రదం చేయండి.....



అక్కన్నపేట,నవంబర్ 21, (మానేటి న్యూస్):
సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేంద్రంలో బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రభారీ మాచర్ల కుమారస్వామి హాజరు కావడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా పాదయాత్ర కార్యక్రమాన్ని కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు పాదయాత్రకు ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ హాజరవుతారని వారు అన్నారు , సర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టేందుకే ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు వారు అన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు పాదయాత్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోపరేటివ్ సెల్ కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, కిసాన్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్లపల్లి వీరాచారి, ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గులోత్ తిరుపతి నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సరూప, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యకులు బానోతు అనిల్,మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మండల ఉపాధ్యక్షులు కేశపూర్ సర్పంచ్ బోనగిరి తిరుపతి, అర్జున్ నాయక్ జగదీశ్వర చారి, మండల కార్యదర్శి వేముల ప్రసాద్, మోర్చాల అధ్యక్షులు మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంట స్వప్న రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గిరిమల రాజు, ఎస్టి మోర్చా అధ్యక్షులు మాలోత్ రాజు, సోషల్ మీడియా కన్వీనర్ , జంగపల్లి శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య, కనకయ్య , గంపల మధు, పల్లె ప్రభాకర్, సంజీవరెడ్డి బొంకురి రజినీకాంత్, రాజు నాయక్, జిల్లా కనకయ్య, ఆవుల కుమార్, శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నల్గొండలో దళిత మహిళ కార్మికురాలును కులం పేరుతో తిట్టి, కొట్టిన వారిపై కేసు నమోదు చేయాలి....

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తందూరి ఎల్లయ్య బహుజన్,సిద్దిపేట జిల్లా కార్యదర్శి మేక రమేష్.....



అక్కన్నపేట, నవంబర్ 21, (మానేటి న్యూస్):
నల్గొండ జిల్లా కేంద్రం లో పారిశుద్ధ దళిత మహిళా కార్మికురాలు ను ఆ కారణముగా కొట్టి కులం పేరున తిట్టిన వ్యక్తి పైన కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘశీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. తందూరి ఎల్లయ్య బహుజన్ మాట్లాడుతూ.. ఎన్ని చట్టాలు ఉన్న కూడా ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం దేశములో రాష్ట్రంలో దళితుల పైన రోజు రోజుకు దాడులు ఎక్కువైతున్నాయి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి జైలు లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఇంకా కూడా సమాజంలో మార్పు రావడంలేదని, దళితులపై అత్యాచారాలు ఆగడం లేదని, ప్రభుత్వం ఇలాంటి వారిపైతగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమాజంలో దళితులు బ్రతక కూడదా? దళితులుగా పుట్టడమే వారు చేసిన తప్ప, ఇంకా పెత్తందారి వ్యవస్థ భారతదేశంలో పోవడం లేదు అని మండిపడ్డారు. వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి, దోషులను కఠినంగా శిక్షించాలని మండిపడ్డారు.

సిద్ధిపేట సభకు ప్రజల భారీ స్పందనతో హరీష్ రావులో ఆందోళన

ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి: తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



కోహెడ, మానేటి న్యూస్, 21,
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేటలో నిర్వహించిన సభకు ప్రజలు భారీగా తరలిరావడంతో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావులో ఆందోళన మొదలైందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని, ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిద్ధిపేట నియోజకవర్గం నుంచే సుమారు 40 వేల మంది ముఖ్యమంత్రి సభకు హాజరయ్యారని తెలిపారు. సిద్ధిపేటకు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడంతో పాటు రూ.540 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. సిద్ధిపేటను తన అడ్డాగా, గడ్డగా చెప్పుకునే హరీష్ రావుకు ముఖ్యమంత్రి ప్రజల సమక్షంలోనే పలు ప్రశ్నలు సంధించారని అన్నారు.బీజేపీతో చర్చలు జరిపారా లేదా అనే అంశంపై సిద్ధిపేట ఎల్లమ్మ గుడిలో ప్రమాణం చేయాలని ముఖ్యమంత్రి విసిరిన సవాల్‌ను హరీష్ రావు స్వీకరించి ముందుగా ఎల్లమ్మ గుడికి వెళ్లి తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా పాత విషయాలను ప్రస్తావించడం సరికాదని విమర్శించారు.కృష్ణా జలాల పంపిణీ, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంపు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీల వాటాకు అంగీకరించడం ద్వారా రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని విమర్శించారు. జీవో 203 ద్వారా పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపునకు ప్రయత్నాలు జరిగిన సమయంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాయలసీమకు నీటిని తరలించే ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండి తెలంగాణ నీటి ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు తెలంగాణకు న్యాయమైన వాటా సాధించేందుకు వాదనలు వినిపిస్తోందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో టాడా కేసుల్లో జైలుకు వెళ్లిన సోలిపేట రామలింగారెడ్డి కుటుంబానికి జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి ప్రశ్నించారని, అమరుడు శ్రీకాంతాచారి తల్లి ఎదుర్కొన్న బాధలను కూడా ప్రజల ముందుకు తీసుకొచ్చారని చెప్పారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన 1,200 మంది అమరవీరుల బలిదానాలకు బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
గత పాలకుల హయాంలో రాష్ట్రంలో జరిగిన అవినీతి, అక్రమాలపై లెక్కలతో సహా అసెంబ్లీలో చర్చించేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. అసెంబ్లీలో చర్చకు రాకుండా బయట విమర్శలు చేయడం సరికాదన్నారు. మాటల గారడీతో ఒక తరాన్ని నాశనం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేశారని బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు చేశారు.
ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ కిట్ పథకంలో ఒక్కో కిట్‌కు రూ.2,800 వరకు అక్రమంగా డ్రా చేశారని, గొర్రెల పంపిణీ పథకంలోనూ అవినీతి జరిగిందని విమర్శించారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ చేశారు.బీఆర్ఎస్‌లో కేసీఆర్ తర్వాత తానే కీలక నాయకుడినని హరీష్ రావు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. గతంలో కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన కొందరు ప్రస్తుతం ఆయనకు మద్దతుగా మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసే ముందు హరీష్ రావు వాస్తవాలను గుర్తుంచుకోవాలని హితవు పలికారు.తెలంగాణలోని సకల జనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా ఉన్నారని, గతంలో జరిగిన ఎంపీ, సర్పంచ్, మున్సిపల్, జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు ఇందుకు నిదర్శనమని తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ నియామకం....



భీమదేవరపల్లి, నవంబర్ 21, (మానేటి న్యూస్): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మాడల్ స్కూల్ లో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి మాట్ల.వెంకటస్వామి మాదిగ ,మండల అధ్యక్షులు వేల్పుల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెస్ ఎఫ్ కమిటీ వేయడం జరిగింది.అధ్యక్షులు గా:మేకల.ప్రశ్రిత ఉపాధ్యక్షులు గా: పులి.ఐషఅధికార ప్రతినిధి గా:పులి. మేఘనప్రధాన కార్యదర్శి: మాడ్గుల.సాత్విక్, కార్యవర్గసభ్యులుగా: తూముల .హాని, కురుసపల్లి. నికిత,వొస్కుల. బ్లెసినా,కొంకట. సిరి,మాడ్గుల.రితిక,కొట్టె. గౌతమి, కొట్టె. సహస్ర, కురుసపల్లి,.ప్రవళికజష్ణ.సుమ ప్రియ, గొర్రె. హానిమ టైవాడ.సిరి,చిర్ర.రోస్ హన్న లను నియమించడం జరిగింది.

కరీంనగర్ ఉప కార్మిక శాఖ కార్యాలయంలో అసలేం జరుగుతోంది?

క్లెయిమ్స్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తితో కార్మిక శాఖ అధికారి భేటీ...హోటల్ సమావేశం వెనుక మర్మమేమిటి?

సమావేశంపై సమగ్ర విచారణ జరపాలి భారతీయ నవజీవన్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్

కరీంనగర్: మానేటి న్యూస్ ప్రతినిధి నవంబర్ 21/
కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన కార్మిక శాఖలో చోటుచేసుకుంటున్న పరిణామాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన కార్మిక శాఖ క్లెయిమ్స్ వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పెద్దపల్లి సత్యంతో కరీంనగర్ కార్మిక శాఖకు చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీ చక్రధర్ రెడ్డి సమావేశమైనట్లు వెలుగులోకి వచ్చిన ఫోటో పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని ఆయన పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఒక హోటల్‌లో ఈ సమావేశం జరిగినట్లు సమాచారం. కార్మిక శాఖ క్లెయిమ్స్ వ్యవహారంపై ఇప్పటికే అనేక ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారికి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి మధ్య జరిగిన ఈ భేటీపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని బండి శ్రీనివాస్ అన్నారు.కార్మికుల సంక్షేమ నిధులు, క్లెయిమ్స్ మంజూరు ప్రక్రియలో పారదర్శకత అత్యంత కీలకమని, ఈ వ్యవహారంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా అధికారులు వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు.అధికారిక విధుల్లో భాగంగానే ఈ సమావేశం జరిగిందా? సమావేశంలో ఏ అంశాలపై చర్చించారు? క్లెయిమ్స్ వ్యవహారానికి సంబంధించి ఏవైనా నిర్ణయాలు తీసుకున్నారా? అనే విషయాలను సంబంధిత అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం నేపథ్యంలో బేరసారాలు జరిగాయనే అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని, అయితే వాటి నిజానిజాలు స్వతంత్ర విచారణ ద్వారానే వెలుగులోకి రావాలని ఆయన పేర్కొన్నారు. ఆరోపణలు నిజమా కాదా అన్నది తేల్చకుండా ఎవరినీ దోషిగా నిర్ధారించలేమని, అదే సమయంలో ఇలాంటి అనుమానాలను నిర్లక్ష్యం చేయడం కూడా సమంజసం కాదని అన్నారు.ఈ నేపథ్యంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చక్రధర్ రెడ్డి, పెద్దపల్లి సత్యం మధ్య జరిగిన సమావేశంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని, సమావేశానికి సంబంధించిన వివరాలు, అధికారిక కారణాలు, సంబంధిత రికార్డులను పరిశీలించాలని బండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.అవసరమైతే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ద్వారా స్వతంత్ర విచారణ జరిపించి, సమావేశంలో ఎలాంటి అక్రమ లావాదేవీలు లేదా అధికార దుర్వినియోగం జరిగిందా అనే అంశాలను నిష్పక్షపాతంగా నిర్ధారించాలని కోరారు.విచారణలో ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలు లభిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు, సస్పెన్షన్ సహా చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల క్లెయిమ్స్ వ్యవహారంలో గతంలో వెలుగులోకి వచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై కూడా సమగ్ర రాష్ట్రస్థాయి విచారణ జరిపించాలని కోరారు.కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన వ్యవస్థలో ఇలాంటి అనుమానాస్పద పరిణామాలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని ఆయన అన్నారు.కార్మికుల హక్కులను కాపాడాల్సిన అధికారులు, కార్మికుల సంక్షేమ నిధుల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బధ్యత ప్రభుత్వానికి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఉందని బండి శ్రీనివాస్ పేర్కొన్నారు.కార్మికుల క్లెయిమ్స్ వ్యవహారంలో నిజాలు వెలుగులోకి రావాల్సి ఉందని, క్మాకుల నిధులకు రక్షణ కల్పించాలని ,బాధ్యులు ఎవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని,ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక హోటల్లో సమావేశంపై నిజానిజాలను ప్రజల ముందు ఉంచాలని, కార్మికుల సంక్షేమ నిధుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, పోటీ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



సందపల్లి చెరువుకు హైడ్రా రక్షణ కవచం



4 ఎకరాల మేర ఆక్రమణలు తొలగించిన హైడ్రా

మానేటి న్యూస్ ప్రతినిధి నపంబర్ 21/
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండిపల్లి విలేజ్‌లోని సందపల్లి చెరువును హైడ్రా శనివారం కాపాడింది. చెరువులోకి జరిగి ప్రహరీ నిర్మించి.. పచ్చిక బైళ్లతో సామ్రాజ్యాన్ని సృష్టించాలనుకునే వారికి హైడ్రా చెక్ పెట్టింది. 4 ఎకరాల వరకూ చెరువులోకి జరిగి ప్రహరీ నిర్మించి ఆక్రమణలకు పాల్పడితే వాటిని హైడ్రా తొలగించింది. మొత్తం చెరువు విస్తీర్ణం 76 ఎకరాలు కాగా.. ఈ మేరకు చెరువు లోపల వైపు కబ్జాలకు ఆస్కారం లేకుండా హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే 100 గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఇంటిని, ఆ పక్కనే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్డును కూడా నేలమట్టం చేసింది. చెరువు లోపల భాగం నుంచి కబ్జాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న హైడ్రా క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నట్టు నిర్ధారించుకుని చర్యలు చేపట్టింది. స్థానిక ఇరిగేషన్ అధికారుల సమక్షంలో హైడ్రా అధికారులు 1600ల మీటర్ల మేర ఫెన్సింగ్ వేశారు. చెరువుకు చెందిన భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు.

వేసవిలో 21 వేల మెగావాట్లు దాటే అవకాశం



ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21

ఎల్?నినో దెబ్బకు వేసవిలో విద్యుత్ డిమాండ్ 21 మెగావాట్లు దాటవచ్చని డిస్కంలు అంచనా వేస్తున్నాయి. దీంతో రోజుకు 5వేల ఎంయూల విద్యుత్ కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా.రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ రాష్ట్రంపై ఎల్?నినో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ప్రస్తుత రబీ పంటకాలంతో పాటు వచ్చే వేసవి సీజన్?లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగవచ్చని డిస్కం(విద్యుత్ పంపిణీ సంస్థలు) అంచనా వేస్తున్నాయి. గతనెల 16న 20,018 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ రికార్డైంది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏటా మార్చి నెలలో రోజువారీ అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదవుతుంటుంది. కానీ ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాల్లేక పోవడంతో అక్టోబరు నెలలోనే అత్యధిక రికార్డు నమోదైంది. వచ్చే మార్చిలో ఇది 21 వేల మెగావాట్లు దాటవచ్చని విద్యుత్ పంపిణీ సంస్థల అంచనా. ఈ నేపథ్యంలో రోజువారీ అదనంగా పెరిగే విద్యుత్ డిమాండ్?కు అనుగుణంగా నిరంతర కరెంటు సరఫరాకు సన్నద్ధం కావాలని ప్రభుత్వం డిస్కంలకు తాజాగా ఆదేశాలను జారీచేసింది.

విద్యుత్ కొరత కారణంగా రోజువారీగా 'భారత ఇంధన ఎక్స్ఛేంజీ (ఐఈఎక్స్)'లో వానాకాలంలోనే 4 వేల మిలియన్ యూనిట్ల (ఎంయూ)ను రూ.2 వేల కోట్లకుపైగా వెచ్చించి విద్యుత్ పంపిణీ సంస్థలు కొనుగోలు చేశాయి. వచ్చే వేసవిలో (ఫిబ్రవరి-మే) కనీసం 5 వేల మిలియన్ యూనిట్ల వరకైనా కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నాయి.ఎల్నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ అమాంతం పెరగడంతో యూనిట్ సగటు ధర ఐఈఎక్స్‌లో(ఇంధన ఎక్స్ఛేంజీల్లో) రూ.7.30కి చేరింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి 6 నెలల్లో ఐఈఎక్స్ ద్వారా మొత్తం 77,200 మిలియన్ యూనిట్ల విద్యుత్ క్రయవిక్రయాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 14.2 శాతం పెరుగుదల రికార్డైంది. ఈ ఏడాది ఒక్క సెప్టెంబరులోనే 12,220 మిలియన్ యూనిట్ల విద్యుత్ క్రయవిక్రయాలు జరగడం మార్కెట్‌లో పెరిగిన డిమాండ్‌ను సూచిస్తోందని ఎక్స్ఛేంజీ తాజా నివేదికలో పేర్కొంది. సెప్టెంబరు 26వ తేదీన ఒక్కరోజే 315 ఎంయూ విద్యుత్ ట్రేడింగ్ జరగడం దేశ చరిత్రలోనే అత్యధిక రోజువారీ కరెంటు కొనుగోలు రికార్డుగా ఇంధన ఎక్స్ఛేంజీ పేర్కొంది.

ముందస్తు ప్రణాళికతో

ఎక్స్ఛేంజీ మార్కెట్‌లో విద్యుత్ ధరలు ఎల్లప్పుడూ ఒకేవిధంగా ఉండవు. విద్యుత్ డిమాండ్?, అందుబాటులో ఉన్న సరఫరా, వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి సంస్థల లభ్యత తదితర అంశాల ఆధారంగా ధరల్లో మార్పులుంటాయి. ఈ నేపథ్యంలో వచ్చే వేసవి సీజన్?కు తెలంగాణ డిస్కంలు ఎక్స్ఛేంజీలో ఎంత కరెంటును కొనుగోలును రోజూ ఏయే సమయంలో కొనాలనే ప్రణాళికను ముందే పక్కాగా రూపొందించకపోతే భారీగా ఆర్థికభారం పెరుగుతుందని సీనియర్ విద్యుత్ ఇంజినీర్లు చెబుతున్నారు.

ఈ ఆర్థికభారం తగ్గాలంటే థర్మల్ పవర్?జనరేషన్ స్టేషన్లలో ఉత్పత్తి పెంచడానికి ఇప్పటినుంచే బొగ్గు సరఫరా, ప్లాంట్ల నిర్వహణలో సాంకేతిక లోపాల నివారణపై దృష్టిపెట్టాల్సి ఉంది. లేనట్లయితే పెద్దఎత్తున వెచ్చించినా ఐఈఎక్స్‌లో అవసరమైనంత విద్యుత్ దొరుకుతుందని చెప్పలేని పరిస్థితి. గత 3 నెలలుగా ఐఈఎక్స్‌లో యూనిట్‌కు రూ.10 చెల్లించి కొందామనుకుంటున్నప్పటికీ కరెంటు దొరకలేదు. వచ్చే వేసవి సీజన్?లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

ఆ 5 గంటలు విద్యుత్ వినియోగం తగ్గించండి! - కరెంట్ అదాపై అవగాహన కల్పించనున్న అధికారులు

విద్యుత్? వినియోగదారులపై 'ట్రూ-అప్' ఛార్జీల భారం - వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న కరెంట్? బిల్లు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచి యాదగిరి

ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21



వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను ప్రారంభించిన సర్పంచ్ బిల్లా యాదగిరి మరియు ఎంపీడీవో గౌరవ కిషన్ నాయక్ ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాల కు ఆర్థిక భద్రతను కల్పించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రతి ఒక్క అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తించే విధంగా గౌరవ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుంది ,వేలేరు మేజర్ గ్రామంలో దాదాపు 2250 రేషన్ కార్డులు ఉన్నాయి ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తించే విధంగా ప్రత్యేకమైన ఏర్పాటను చేయడం జరిగింది ప్రతిరోజు పరిమితి మేర దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది కావున గ్రామ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపినారు ఈ పథక ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిపి కార్యదర్శి విజయ ,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది , సిపీలు మహిళా సంఘాల అధ్యక్షులు ,మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

విద్యుత్ బకాయిలపై దృష్టి సారించండి

సమీక్షా సమావేశంలో (డిఈ) బి.సారయ్య



ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21

స్టేషన్ ఘనపూర్ శనివారం పట్టణ కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడిఈ పి.రణధీర్ రెడ్డితో కలిసి విద్యుత్ సిబ్బందితో విద్యుత్ బకాయిలపై సమీక్షా సమావేశం నిర్వహించిన డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి.సారయ్య విద్యుత్ సిబ్బంది పేరుకపోయిన విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టాలన్నారు ఘనపూర్ మండల పరిధిలోని ఘనపూర్,శివునిపల్లి విభాగాల విద్యుత్ సిబ్బందితో సమీక్షలో డిఈ మాట్లాడుతూ విద్యుత్ బకాయిల వసూళ్ల ప్రక్రియ వేఫవంతం చేయాలన్నారు,పేరుకుపోయిన బకాయిలను రాబట్టడానికి సిబ్బంది ప్రత్యేక ప్రణాళిక ద్వారా వసూళ్లలో ఈనెల నిర్దేశత లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు,విద్యుత్ పనులు నిర్వహించే సమయంలో 'పన్ మినిట్ రూల్' విధానం పాటిస్తూ పనులు కొనసాగించాలన్నారు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు బకాయిలు లేకుండా సక్రమంగా చెల్లించాలని ఈసందర్భంగా డిఈ సారయ్య కోరారు,వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రాబోయే రోజుల్లో విద్యుత్ ఉత్పత్తిలో కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున వినియోగదారులు సరఫరాలో పొదుపును పాటించాలన్నారు,వేసవి తీవ్రతను వినియోగించుకొని రూఫ్ టాఫ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు,ఈకార్యక్రమంలో ఏఈలు పి.శంకర్,శివకుమార్,సబ్ ఇంజనీర్ హరిత,జేఏఓ జనార్ధన్,ఫోర్మెన్ సంకె.రవీందర్,లైన్ ఇన్స్పెక్టర్లు యాదగిరి,పెద్దిరెడ్డి,కాలురామ్,లైన్మెన్లు వాసం శ్రీధర్,యుగేందర్,సురేందర్ రెడ్డి,సుధాకర్,లక్ష్మతి,సాయిబాబు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ రిజర్వేషన్లు రోస్టర్ విధానాన్ని సవరించాలి



ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21

దూళ్మిట మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ముఖ్య నాయకులు సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ! ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణలోని భాగంగా చేపట్టిన రోస్టర్ విధానాన్ని పున: సమీక్షించి సవరించాలని అన్నారు రోస్టర్ విధానం వలన మాలలకు ఎస్సీ గ్రూప్ థర్డ్ లోని 26 కులాలు విద్య, ఉద్యోగాలలో , ఉద్యోగ ప్రమోషన్లలో పూర్తిగా అన్యాయం జరిగింది. రోస్టర్ విధానాన్ని సవరించే వరకు ఎలాంటి ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేయొద్దని డిమాండ్ చేశారు.ఈనెల 23.11.2026(సోమవారం) రోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ , జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ రాగం శ్రీరాములు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బుట్టి సత్యనారాయణ, వెన్న రాజు, రాష్ట్ర సాంస్కృత చైర్మన్ ఎలుక దేవయ్య విచ్చేస్తున్నారు కావున అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో రావలసిందిగా మనవి.ఈ కార్యక్రమంలో: డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్ , చేర్యాల మండల నాయకులు మద్దూరు కనకయ్య ,సుద్దాల నర్సింహులు ,పులి కనకయ్య ,సుద్దాల జగ్గయ్య, మేకల దీపక్, సుద్దాల సాయి, సుద్దాల బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు మెరుగుపరచాలి



ప్రజా సంఘాల నాయకులు

జోగులాంబ గద్వాల, నవంబర్ 21 (మానేటి న్యూస్):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న వైద్యపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించి, పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజా యువజన సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, భారత కార్మిక సమాఖ్య నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఝాన్సీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసీజీ, ఎక్స్‌రే పరికరాలు సక్రమంగా పనిచేయకపోవడంతో చికిత్స కోసం వచ్చే పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర వైద్య పరీక్షలు సైతం అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత పరికరాలను మరమ్మతు చేయించి సేవలను పునరుద్ధరించాలని కోరారు.అలాగే రాత్రి వేళల్లో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.2,000 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ల పేరుతో రోగుల బంధువుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులపైనా విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించాల్సిన వైద్య సేవలకు డబ్బులు వసూలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు.మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇక్కడ వైద్య సదుపాయాలు లేవని చెబుతూ ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులతో కుమ్మక్కై రోగులను అక్కడికి పంపుతున్నట్లు విచారణలో తేలితే సంబంధిత వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన వైద్య ఆధారమని, అక్కడే అన్ని రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు ఉచితంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు హలీం పాషా, భారత కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల

గుర్తింపు కమిటీ సమావేశం....



భీమదేవరపల్లి,నవంబర్ 21(మానేటి న్యూస్):

మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ కే. కేశవరావు, మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, శ్యామ్ మోహన్ పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ ఇప్పటికే వివిధ యూనివర్సిటీల ఉద్యమకారులు, కళాకారులు, సబ్బండ వర్గాలతో సంప్రదింపులు జరిపింది. ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు జరిగిన పనుల పురోగతినిఈ సమావేశంలో సమీక్షించారు. గుర్తింపు ప్రక్రియలో ఇంకా చేపట్టాల్సిన చర్యలు వాటి పురోగతిపై కమిటీ సభ్యులు చర్చించారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం ఏర్పాటు చేయనున్న వెబ్సైట్ ప్రస్తుత స్థితి, ఎప్పటిలోగా ప్రారంభించాలి. వెబ్ సైట్ ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను సంబంధించిన వెబ్ సైట్ ను వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని విధాలుగా కృషి చేయాలని కమిటీ అభిప్రాయపడింది. వెబ్ సైట్ ఏర్పాటుపై తదుపరి పురోగతిని త్వరలోనే మరోసారి సమీక్షించి వెబ్ సైట్ ప్రారంభం, తదుపరి కార్యాచరణ పై మరో ప్రకటన చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు వంగర, ముల్కనూర్ లలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం...





భీమదేవరపల్లి నవంబర్ 21, (మానేటి న్యూస్):.

భీమదేవరపల్లి మండలం లోని వంగర ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం అని డాక్టర్లు రెహమాన్, మునిబ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నా నుండి 5 సంవత్సరాల లోపు గల పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముల్కనూర్ ఆరోగ్య కేంద్రం పరిధిలో 11 గ్రామ పంచాయతీల్లో21 బూతులు ఒక మొబైల్ టీం సహాయంతో దాదాపు 1885 డోసులను అందించడం కోసం ఏర్పాటులో పూర్తి చేసినట్లు డాక్టర్ మునీబ్ తెలిపారు. వంగర ఆరోగ్య కేంద్రం పరిధిలో 23 బూతులతో ఒక మొబైల్ టీం సహాయంతో దాదాపు 2200 డోసులు అందించడం కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వంగర డాక్టర్ రెహమాన్ తెలిపారు. మండలంలో దాదాపు 150 మంది సిబ్బందితో పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పల్స్ పోలియో డోసుల కోసం 23,24, తేదీలలో ఇంటింటా పల్స్ పోలియో సర్వే చేపట్టి మిగతా డోసులు అందిస్తామని స్పష్టం చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తుందని, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని, గతంలో చుక్కలు వేసుకున్న పిల్లలకు కూడా ఈ కార్యక్రమంలో మళ్లీ వేయించాలని తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యం,పక్షవాతం వ్యాధి నుంచి రక్షణ కల్పించాలని సూచించారు.

జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత దయాకర్‌కు ఘన సన్మానం

అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి -- తూముల సదానందం



హనుమకొండ, మానేటి న్యూస్, నవంబర్ 21,

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్‌కు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఘనంగా సన్మానం చేశారు. శనివారం హనుమకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అవార్డు అందుకున్న అనంతరం తొలిసారిగా హనుమకొండ జిల్లా సందర్శించిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా అభినందనలు తెలిపారు. సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం మాట్లాడుతూ.. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ సదస్సు 2026-27 అవార్డుల కార్యక్రమంలో దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రముఖులు పాల్గొన్నారని తెలిపారు. వివిధ రంగాల్లో సేవలందించిన వారిని 30 విభాగాల్లో ఎంపిక చేసి సత్కరించగా, వెల్మకంటి దయాకర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకోవడం తెలంగాణకు గర్వకారణమన్నారు. సమాజ సేవకులను మనమే గుర్తించి గౌరవించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.అవార్డు గ్రహీత వెల్మకంటి దయాకర్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొని ప్రపంచ మేధావిగా ఎదిగారని కొనియాడారు. సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, హక్కులను ప్రసాదించిందని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత చెడు వ్యసనాలకు, పెడదారి పట్టించే మార్గాలకు దూరంగా ఉండి విద్య, విజ్ఞానం, సామాజిక చైతన్యంతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొర్రె థామస్, రాష్ట్ర ముఖ్య సలహాదారు ఈసంపల్లి నిలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇసంపల్లి రమేష్, జిల్లా, మండల నాయకులు కాంతారావు, గొర్రె తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు కమిషనర్ దేశాల భూపాల్‌ను ఘనంగా సన్మానించిన ఆర్టీఐ సర్వీస్ సొసైటీ



సాగర్ మానేటి ప్రతినిధి, కమలాపూర్

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్న రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ దేశాల భూపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ గుర్తింపు (రిజిస్ట్రేషన్ నంబర్ 53/2026), నీతి ఆయోగ్ ఎన్జీవో దర్పన్ గుర్తింపు (ఐడీ ూూ/2026/0976823) పొందిన జాతీయ స్థాయి సంస్థ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కే. బాబూరామ్ నాయక్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ దేశాల భూపాల్‌కు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామస్థాయి కార్యకర్తల నుంచి కమిటీ సభ్యుల వరకు ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరికీ సమానంగా సేవలు అందిస్తూ, సమాచార హక్కు చట్టం అమలుపై సరైన మార్గదర్శకత్వం వహిస్తున్న కమిషనర్‌కు సొసైటీ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సొసైటీ కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తా

ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం--2005 అమలుకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజల్లో చట్టంపై అవగాహన పెంచేందుకు సొసైటీ చేపట్టే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తానని, సంస్థకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు తమ విధులు, అధికారాలు, బడ్జెట్, సంక్షేమ పథకాలు తదితర సమాచారాన్ని ప్రజలకు స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచాల్సిన అవసరాన్ని వివరించారు. సెక్షన్ 6, 7 ప్రకారం సమాచార దరఖాస్తు విధానం, సమాచారాన్ని అందించాల్సిన గడువులు, సెక్షన్ 8లో పేర్కొన్న మినహాయింపులు, సెక్షన్ 18, 19 ప్రకారం ఫిర్యాదులు, అప్పీళ్ల విధానం, సెక్షన్ 20 కింద అధికారులపై జరిమానాలు విధించే నిబంధనలను వివరించారు.సమాచార హక్కు చట్టంలోని అంశాలపై ప్రజలకు, కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు.

ప్రజల్లో చైతన్యానికి విస్తృత అవగాహన కార్యక్రమాలు

సొసైటీ జాతీయ అధ్యక్షులు కే. బాబూరామ్ నాయక్ మాట్లాడుతూ తమ సంస్థ గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తోందన్నారు. కమిషనర్ సూచనలు, సహకారంతో చట్టంలోని ప్రతి సెక్షన్‌పై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం, అవినీతి నిర్మూలనకు కృషి చేయడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా సెక్షన్ 4(1)(బి) నిబంధనలు పక్కాగా అమలయ్యేలా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని, సమాచార హక్కు కార్యకర్తలకు అండగా ఉంటూ కమిషన్‌తో సమన్వయం చేసుకుని పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నారామోని హరిష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వినోద్ చారి, మండల అధ్యక్షులు వరకుప్పల ఆంజనేయులు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బౌద్ధ సంప్రదాయంలో నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ



ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21

బుద్ధుని మార్గంలో శాంతి, కరుణ, మైత్రితో గృహప్రవేశం జరగాలని ఆకాంక్ష బత్తుల గోపాల్ సోదరి మౌనిక నూతన గృహ నిర్మాణం చేపట్టనున్న సందర్భంగా బౌద్ధ సంప్రదాయం ప్రకారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం జె. వెంకట్ స్వామి బౌద్ధాచారి అధ్యక్షతన నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షుడు జవ్వాజి కిషన్ బౌద్ధాచారి, జిల్లా కార్యదర్శి ఉపాసక దండు మోహన్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జవ్వాజి కిషన్ బౌద్ధాచారి మాట్లాడుతూ.బౌద్ధ సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తున్న ఈ భూమి పూజతో నూతన గృహ నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తయి, మౌనిక కుటుంబం సుఖసంతోషాలతో నూతన గృహంలోకి అడుగుపెట్టాలని భగవాన్ గౌతమ బుద్ధుని ఆశీస్సులు కోరుకుంటున్నానని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని ధమ్మ మార్గాన్ని స్వీకరించి సమాజానికి శాంతి, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే గొప్ప సందేశాన్ని అందించారని అన్నారు. నేడు విద్యార్థులు, యువత బుద్ధుని ఆలోచనలను అధ్యయనం చేస్తూ ధమ్మ మార్గం వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.భగవాన్ బుద్ధుడు ప్రపంచ ప్రజలందరూ శాంతి, కరుణ, మైత్రితో సుఖసంతోషాలతో జీవించాలని బోధించారని, మనమందరం కూడా ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

అలాగే గృహ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి కుటుంబ సభ్యుల కలను సాకారం చేయాలని మేస్త్రీకి సూచించారు.

ఈ కార్యక్రమంలో గద్దె కొమురయ్య అభిధమ్మ బోధి బౌద్ధాచారి, గ్రామ పెద్దలు సురాసి రాజయ్య, నరసయ్య, బండెల ప్రసాద్, యాక లక్ష్మి, సమ్మయ్య, శ్రీనివాస్, కాలనీవాసులు, బత్తుల గోపాల్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

బౌద్ధ సంప్రదాయంలో భూమి పూజకు అవసరమైన సామగ్రిభగవాన్ గౌతమ బుద్ధుని ప్రతిమ లేదా ఫోటో.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిమ లేదా ఫోటో.బుద్ధుని ఫోటో ఏర్పాటు చేయడానికి ఎత్తైన బల్ల లేదా కుర్చీ.

బల్ల లేదా కుర్చీపై పరచడానికి తెల్లని వస్త్రం.ఐదు రకాల పువ్వులు. ఐదు రకాల పండ్లు. కొవ్వొత్తులు, అగరబత్తులు, అగ్గిపెట్టె.

కంకణాలు కట్టడానికి ఉపయోగించే తెల్లని దారం.బోధి వృక్షం నుంచి రాలిన ఆకులు. నీటితో నింపిన చెంబు లేదా చిన్న కుండ.

బౌద్ధ కండువాలు, బౌద్ధ జెండాలు. వీలైతే మిఠాయిలు.డ్రెస్ కోడ్: బౌద్ధాచార్యులు, ఉపాసకులు తెల్లని దుస్తులు ధరించి కార్యక్రమానికి హాజరుకావాలి.జై భీమ్! నమో బుద్ధాయ!బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా శాఖ, తెలంగాణ.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంటెస్ట్ జెడ్పిటిసి జాటోత్ శ్రీనివాస్ నాయక్

పర్వతగిరి:(మానేటి న్యూస్) నవంబర్ 21



పర్వతగిరి మండల ఉమ్మడి రావూరు గ్రామ మాజీ సర్పంచ్ రామావత్ వేముల నాయక్ సతీమణి మృతి చెందిన విషయం తెలవగానే మృతురాలి ఇంటికి వెళ్లి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. హేమ్లా నాయక్ కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘంగా సేవలు చేసినవారని ఏకగ్రీవంగా పలుదపాలు సర్పంచ్గా పనిచేసే ఉమ్మడి రావూరు గ్రామ ప్రజల సేవ చేసిన ఆయన భార్య మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీనివాస్ నాయక్ హుటాహుటిన రావూరుకు చేరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోత్య తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతసేవ్య నాయక్, గ్రామ మాజీ అధ్యక్షుడు మెగావత రవి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లునవతమంగ్య నాయక్,బొట్ల కనకరాజు, రామావత్ దీప్లా నాయక్, బొట్ల వెంకటేశ్వర్లు, చీకటి శ్రీధర్,బండి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన పాశం రాజు ని పరామర్శించిన యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్

ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి సింగపురం ఇందిరక్క తనయుడు, యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ నష్కల్ గ్రామానికి చెందిన పాశం రాజు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాశం రాజు కి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, ఆయన ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి సహాయం అవసరమైనా సింగపురం ఇందిరక్క తరఫున అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, కష్టాల్లో ఉన్నవారికి భరోసా కల్పించడం మా నాయకత్వం యొక్క ప్రధాన లక్ష్యం.ఈ పరామర్శ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శాగంటి మణి , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బత్తిని ఎల్ల గౌడ్ , నష్కల్ గ్రామ ఉపసర్పంచ్ ఆరూరి మాధవ్ , గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోతి రాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడెం రాంబాబు , మూడెం సునీల్ , ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పాశం రాజు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

విద్యుత్ పొదుపు విద్యార్థుల బాధ్యత ఎన్పిడిసీఎల్ ఏడిఈ పి.రణధీర్ రెడ్డి



ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21

స్టేషన్ ఘనపూర్ శనివారం పట్టణ కేంద్రంలోని 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రంలో శివునిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషన్ల్ (ఎలక్ట్రికల్) కోర్సు చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ ఉత్పత్తి,సరఫరా విధానం,పాటించాల్సిన జాగ్రత్తలు,భద్రతా నియమాలు మరియు విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించిన ఎన్పిడిసీఎల్ ఘనపూర్ ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి ఎల్నినో కారణంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి ప్రతిఒక్కరు విద్యుత్ సరఫరాను పొదుపుగా వాడుకొనేలా బాధ్యత తీసుకోవాలని విద్యార్థులను కోరారు ఈసందర్భంగా ఏడిఈ రణధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా వట్ల భద్రతా జాగ్రత్తలతో పాటు పొదుపు గురించి ప్రతీ సామాన్యునికి అవగాహన ఉండాలన్నారు,వర్షాభావ పరిస్థితితుల వల్ల రానున్న కాలంలో విద్యుత్ ఉప్పత్తిలో ఎదురయ్యే ఇబ్బందుల నుండి పొదుపు ఒక్కటే పరిష్కార మార్గమని ఈసందర్భంగా ఏడిఈ రణధీర్ రెడ్డి అన్నారు,అందుకు ఎల్ఈడి విద్యుత్ పరికరాలు వాడడం తోపాటు అవసరాన్ని బట్టి మాత్రమే విద్యుత్ సరఫరాను వినియోగించు కోవాలని అన్నారు రానున్న రోజుల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున ప్రతీ ఇంటిపై రూఫ్ టాఫ్ సోలార్ ప్యానల్ లను ఏర్పాటు చేసుకొని సూర్యరష్మితో విద్యుత్ సరఫరాను ఉత్పత్తి చేయడం ద్వారా విద్యుత్ సరఫరాలో కొరత అనేదే ఉండదని ఏడిఈ సూచించారు,ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పెద్దపల్లి శారధ,అధ్యాపకులు జి.కమలాకర్,ఎం.నరేష్,సబ్ ఇంజనీర్ హరిత,సబ్ స్టేషన్ లైన్మెన్ బి.రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగపురం ఇమ్మానియేల్ రాజు

ధర్మసాగర్ మానేటి న్యూస్ నవంబర్ 21

ఈరోజు మడికొండలోని సుశీల ఫంక్షన్ హాల్లో ధర్మసాగర్ కేంద్రంలోని సీయోను మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు అపోస్తులుడు ప్రభాకర్(శ్రీఖ్ప) నలిమెల సునీత ప్రథమ పుత్రుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులైన పీటర్ మనీషా ను ఆశీర్వదించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి సింగపురం ఇందిర మేదం కుమారుడు సింగపురం ఇమ్మానుయేల్ రాజ్

వారితోపాటు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బత్తిని ఎల్లయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు సంద్ర సందీప్ మరియు ధర్మసాగర్ మండల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

రైతులకు ఫామ్ పాండ్‌పై అవగాహన

-- గ్రామ ప్రజలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం వివరాలులి

మన్నెంపెల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్.



తిమ్మాపూర్ ప్రతినిధి మానేటి న్యూస్ నవంబర్ 21.

మన్నెంపల్లి గ్రామంలో రైతులకు ఉపయోగపడే ఫామ్ పాండ్ (ఖ్ఖీతీఎ ్రాశీఅ) నిర్మాణం, దాని ప్రయోజనాలపై గ్రామంలోని మదన కరుణాకర్ వ్యవసాయ పొలం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫామ్ పాండ్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవడం, నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడే విధానం గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో లిఇందిరమ్మ జీవిత బీమా పథకంలి గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ స్వయంగా ఆన్లైన్ నమోదు ప్రక్రియను నిర్వహించి, పథకం యొక్క ప్రయోజనాలు, నమోదు విధానం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అర్హులైన గ్రామ ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లిఉప సర్పంచ్ బూడిద కిషోర్, పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు దరిపల్లి రమ్యశ్రీ, సంధి లక్ష్మి, సుదగోని అనూష తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, రైతుల సంక్షేమం మరియు గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ కృషి చేస్తోంది.

ముగిసిన రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీలు

బహుమతులు అందజేసిన "బండి" , " కవ్వంపల్లి".



తిమ్మాపూర్ ప్రతినిధి మానేటి న్యూస్ నవంబర్ 21.

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని అలుగునూర్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా క్రికెట్ అభివృద్ధి టోర్నమెంట్ పేరిట నిర్వహించిన రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన జట్లకు, క్రీడాకారిణులకు వారు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, ముఖ్యంగా ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ అద్భుత ప్రతిభ కనబరుస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని కొనియాడారు. క్రీడల్లో మహిళలు మరింతగా రాణించేందుకు తగిన అవకాశాలు, ప్రోత్సాహం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారిణులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు హెచ్‌సీఏ ఇలాంటి రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా జిల్లాల స్థాయిలోని ప్రతిభావంతులైన మహిళా క్రికెటర్లను గుర్తించి, వారిని భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాభిమానులు, క్రీడాకారిణులు తదితరులు పాల్గొన్నారు. అల్గునూరు లోని వెలిచాల జగపతి రావు మెమోరియల్ క్రికెట్ గ్రౌండ్ లో ఈనెల 11 నుంచి 21వ జరిగిన ఈ టోర్నమెంట్ లో 120 మంది ప్రతిభావంతులైన మహిళా క్రికెటర్ల తో కూడిన 8 జట్లు పాల్గొన్నాయి

ఇందిరమ్మ రూ.5 లక్షల భీమా పథకాన్ని ప్రారంభించిన తాసిల్దార్ గుర్రం, శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో, యాదగిరి.

పేదల సేవలోనే పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత, సుధాకర్.



సైదాపూర్ నవంబర్ 21 మానేటి న్యూస్ ప్రతినిధి

సైదాపూర్ మండలంలో శనివారం రోజున, మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. వె-సైదాపూర్ తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ శనివారం రోజున స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఈ పథకం దరఖాస్తు నమోదు ప్రక్రియను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తో కలిసి స్థానిక సర్పంచ్ సునీత రవీందర్ ఎంపీడీవో యాదగిరి ఎంపీ ఓ బసీరుద్దీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కుటుంబ యజమానికి బీమా భద్రత కల్పించడం ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.మండల మార్కెట్ కమిటీ చైర్మన్, దొంత సుధాకర్ మాట్లాడుతూలి

ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని, కుటుంబంలో సంపాదించే ఒక వ్యక్తికి మాత్రమే బీమా వర్తిస్తుందని వివరించారు. బీమా పొందే వ్యక్తి మరణించిన సందర్భంలో ముందుగా నమోదు చేసిన నామినీకి రూ.5 లక్షల బీమా మొత్తం అందుతుందని తెలిపారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని, లబ్ధిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

నవంబర్ 19 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన వారు బీమా పొందే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్‌తో పాటు అవసరమైన వివరాలను తీసుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

గ్రామంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి ఈ పథకంపై అవగాహన కల్పించి, అందరికీ ప్రయోజనం చేకూరేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి సింగిల్ విండో అధ్యక్షులు పంతంగి రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడా కొండల్ రెడ్డి గుండారపు శ్రీనివాస్ మేకల రాజు పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు ఉపసర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేది చెకుముకి టాలెంట్ టెస్ట్

మండల విద్యాశాఖ అధికారి.....బిక్షపతి

పర్వతగిరి: (మానేటి న్యూస్) నవంబర్ 21

పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం చెకుముకి టాలెంట్ టెస్ట్ లను జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో బైరి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేదే చెకుముకి టాలెంట్ టెస్ట్ అని మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి అన్నారు. పర్వతగిరి ఉన్నత పాఠశాలలో పర్వతగిరి మండలంలోని 8 వ తరగతి నుండి పడవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గా బైరీ తిరుపతి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాలను మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సబ్జెక్టు విషయాలపై పట్టు సాధించడమే కాకుండా సృజనాత్మకంగా ఆలోచించే విధానం అలవర్చుకోవడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ పోటీలలో 11 పాఠశాలల నుండి 27 విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగిందని కన్వీనర్ బైరీ తిరుపతి తెలిపారు. మండల స్థాయిలో ఎంపిక చేయబడ్డ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాచారి , కేశవులు , జయరాజ్ , సురేష్ , రేష్మ స్వాతి, అనురాధ, రోహిణి, స్వామి, రాజు , తదితరులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు

తిమ్మాపూర్ ప్రతినిధి మానేటి న్యూస్ నవంబర్ 21



. బాలల దినోత్సవం పురస్కరించుకుని మహిళాభివృద్ధి మరియు సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల కరీంనగర్ విద్యార్థులు కుంచం అక్ష య్ ప్రథమ, వ్యాసరచన విభాగంలో సీపల్లి చరణ్ ద్వితీయ బహుమతులను సిడబ్ల్యూసి చైర్ పర్సన్ శ్రీ రామోజు ధనలక్ష్మి, సంక్షేమ శాఖాధికారి సరస్వతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రామారావు , పర్వీన్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జక్కు కృష్ణమూర్తి గౌడ్, మాలోతు ప్రవీణ్, పబ్బతి రఘు, గోషికొండ శివాజీ, కాశపాక రాజు, వంగ ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు



పర్వతగిరి:(మానేటి న్యూస్) నవంబర్ 21

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా శనివారం పర్వతగిరి మండలం, గోపనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో మాలోతు శంకర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాషా పాల్గొన్నారు. అర్హులైన కుటుంబాలకు బీమా పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా దరఖాస్తుల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

నవంబర్ 22న వరంగల్‌లో కేటీఆర్ జన చైతన్య సభ.. భారీ సంఖ్యలో తరలిరావాలి: ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు

పర్వతగిరి:(మానేటి న్యూస్) నవంబర్ 21



నవంబర్ 22వ తేదీన హన్మకొండలోని కేడీసీ కళాశాల (ఖణజ జశీశ్రీశ్రీవస్త్రవ) మైదానంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ జన చైతన్య బహిరంగ సభను విజయవంతం చేయాలని పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ గారి ఆదేశాల మేరకు ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పర్వతగిరి మండలంలోని మండల, గ్రామస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి జన చైతన్య సభను విజయవంతం చేయాలని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎం. మనోజ్ గౌడ్



పర్వతగిరి :(మానేటి న్యూస్) నవంబర్ 21

పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన ఏవీ న్యూస్ రిపోర్టర్ గడ్డం యాకాంభ్రం కుమార్తె గడ్డం అక్షయ అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం నిన్న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి అక్షయను పరామర్శించారు. అదేవిధంగా, ఒగ్గు శ్రీను సతీమణి ఒగ్గు సంధ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరువురి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించిన ఎం.మనోజ్ గౌడ్ ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర యాకయ్య, రాజు, యాకంభ్రం,ఇస్మైల్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు.

మానేటి న్యూస్ నవంబర్ 21 శంకరపట్నం

బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ నుంచి శనివారం సాయంత్రం బైక్‌పై సైదాపూర్ వెళ్తున్న ఓ వ్యక్తి అంబాల పూర్ మీదుగా వెళు న్నాడు.చీన 563 వెళ్లే హైవే రోడ్డు అంబాలాపూర్ గ్రామ మూలమలుపు ఎదురుగా అదుపు తప్పి కిందపడిపోయాడు. ఈ సంఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు 108 లో ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వ్యక్తి కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లి చెందిన సాయి కిరణ్ డాక్టర్ గా గుర్తించారు.

కరీంనగర్ న్యాయ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టం

- న్యాయ దిగ్గజం రామ్ జెఠ్మలానీ విగ్రహావిష్కరణ

- భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వర్చువల్ ఆవిష్కరణ

- సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల విశిష్ట భాగస్వామ్యం



మానేటి న్యూస్ ప్రతినిధి నవంబర్ 21/

భారత న్యాయరంగంలో తన అసాధారణ ప్రతిభ, న్యాయపరిజ్ఞానం, వాదనా పటిమతో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ కేంద్ర మంత్రి, భారత బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ దివంగత రామ్ జెఠ్మలానీకి కరీంనగర్‌లో ఘన నివాళి అర్పించారు. ఆయన న్యాయరంగానికి అందించిన అమూల్యమైన సేవలకు గుర్తుగా కరీంనగర్‌లోని జస్టిస్ కుమారయ్య కాలేజ్ ఆఫ్ లా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని శనివారం రోజున ఉదయం 10-30 ని. లకు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గారు వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పుల్లిచెర్ల సామ్ కోషి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్ గార్లు పాల్గొన్నారు. రామ్ జెఠ్మలానీ కుమారుడు, రాజ్యసభ సభ్యుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు స్వామినాథన్ గురుమూర్తి తదితర ప్రముఖుల హాజరుతో కార్యక్రమం విశిష్టతను సంతరించుకుంది. దేశ అత్యున్నత న్యాయస్థానం, తెలంగాణ హైకోర్టుకు చెందిన ఉన్నత న్యాయమూర్తులు ఒకే వేదికపై భాగస్వాములు కావడం ఈ వేడుకకు ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకువచ్చింది. న్యాయవాద వృత్తిలో అసాధారణ ప్రతిభ కనబరిచిన రామ్ జెఠ్మలానీ తన సుదీర్ఘ ప్రస్థానంలో దేశవ్యాప్తంగా అనేక సంచలనాత్మక, కీలక న్యాయపరమైన కేసుల్లో వాదనలు వినిపించారు. న్యాయవాదిగా మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధిగా, కేంద్ర మంత్రిగా, భారత బార్ కౌన్సిల్ చైర్మన్‌గా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ దేశానికి విశేష సేవలందించారు. న్యాయం పట్ల ఆయనకున్న నిబద్ధత, నిర్భయమైన వైఖరి, రాజ్యాంగ విలువల పట్ల గౌరవం, న్యాయవాద వృత్తిలో చూపిన అంకితభావం భారత న్యాయరంగ చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందాయి. అటువంటి న్యాయరంగ మహనీయుడి విగ్రహాన్ని న్యాయ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసి, భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా వర్చువల్‌గా ఆవిష్కరించడం కరీంనగర్ న్యాయ విద్యారంగానికి గర్వకారణం. ఈ స్మారక విగ్రహం న్యాయ విద్యార్థులకు, యువ న్యాయవాదులకు వృత్తిపరమైన విలువలు, న్యాయ స్వాతంత్ర్యం, రాజ్యాంగ పరిరక్షణ, న్యాయం పట్ల అంకితభావం వంటి ఆదర్శాలను నిరంతరం గుర్తుచేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలవనుంది. సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టుల ఉన్నత న్యాయమూర్తులు, న్యాయరంగ ప్రముఖులు, విశిష్ట అతిథుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ వేడుక కరీంనగర్ న్యాయ విద్యారంగానికి విశేష గుర్తింపును తీసుకువచ్చింది. భారత న్యాయరంగానికి విశేష సేవలందించిన రామ్ జెఠ్మలానీ జీవిత ప్రస్థానాన్ని, ఆదర్శాలను భావితరాలకు పరిచయం చేసే చిరస్మరణీయ స్మారకంగా ఈ విగ్రహం నిలవనుంది. ఈ కార్యక్రమంలో జస్టిస్ కుమారయ్య కాలేజ్ ఆఫ్ లా కరస్పాండెంట్ డాక్టర్ కె. జలజ, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.వర్చువల్ ఆవిష్కరణ అనంతరం కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ కె. జలజ తో కలిసి కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు పూరెల్ల రాములు, సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్, పి. అనురాధ, గౌరు రాజిరెడ్డి, పెరుక రంగయ్య, భూక్య రజనీష్.ఏ.కిరణ్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది, న్యాయ విద్యార్థులు పాల్గొని విగ్రహానికి పుష్పాలు సమర్పించి, ఆయన న్యాయ సేవలను స్మరించుకొని నివాళులు అర్పించారు.

-- జస్టిస్ కుమారయ్య కాలేజ్ ఆఫ్ లా, కరీంనగర్

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి 70వ ఎస్ జి ఎఫ్, జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలు హైదరాబాద్ లో నిర్వహించారు

జాతీయ స్థాయ పోటీలను ఈ నవంబర్ నెలలో మధ్యప్రదేశ్ లో నిర్వహించబడును

విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

మానేటి న్యూస్ ప్రతినిధి నవంబర్ 21/

క్రీడలు మన శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను మరియు జట్టు కృషిని పెంపొందించి సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధికి చేయూతనిస్తాయని మరియు క్రీడలు శరీరాన్ని చురుకుగా ఉంచుతాయని, గుండె ఆరోగ్యాన్ని బలపరుస్తాయని & ప్రధానంగా బరువును నియంత్రించడంలో చాలా సహాయపడుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి ఎస్ జి ఎఫ్, జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఒత్తిడిని తగ్గించి జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రతను పెంచుతాయని, ఆటల పోటీల నియమాలను పాటించడం, లక్ష్యాలను చేరుకోవడం మరియు కష్టపడి పనిచేయడం వంటివి క్రీడల ద్వారా అలవడుతుందని వారు చెప్పారు. ఇతరులతో కలిసి పని చేయడం, స్నేహాలను పెంచుకోవడం మరియు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు చెప్పారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడలకు చాలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మరియు వివిధ క్రీడలకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ కావలసినటువంటి ప్రోత్సాహంతో పాటు వనరులను సైతం కల్పించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో హైదరాబాద్ లో నిర్వహించినటువంటి ఎస్ జి ఎఫ్, రాష్ట్రస్థాయి అండర్ 14 బాలుర బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఆరుష్ వర్ధన్ అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా బంగారు పతకాన్ని కైవసం చేసుకుని ఈ నవంబర్ నెలలో మధ్యప్రదేశ్ లో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపికైనడని హర్షం వ్యక్తం చేస్తూ ఎంపికైన సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి జాతీయస్థాయిలోనూ అద్భుత ప్రదర్శన కనబరిచి పతకాలను కైవసం చేసుకోవాలని మరియు తెలంగాణ రాష్ట్ర కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



ఆపద వేళ కుటుంబానికి రూ.5 లక్షల భరోసా..

పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా..

కరీంనగర్ జిల్లాలో ప్రారంభమైన నమోదు శిబిరాలు..

నెల రోజుల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో క్యాంపులు

కుటుంబానికి ఒకరికి మాత్రమే బీమా.. నామినీలకు రూ.5 లక్షల పరిహారం..

18 నుంచి 59 ఏళ్లలోపు వారికి అర్హత.. ఇతర బీమా పథకాల లబ్ధిదారులకూ అవకాశం

కరీంనగర్ జిల్లాలో ఆహార భద్రత కార్డు హౌస్ హోల్డ్స్ 3,49,125

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..



కరీంనగర్ మానేటి న్యూస్ ప్రతినిధి నవంబర్ 21/

కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు దూరమైతే ఆ ఇంటి పరిస్థితి ఏమిటి? పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు, భవిష్యత్తు బాధ్యతలకు ఆర్థిక భరోసా ఎలా? ఇలాంటి ఆపద సమయంలో పేద కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాలో శుక్రవారం నుంచి నమోదు శిబిరాలు ప్రారంభమయ్యాయని, నెల రోజుల వ్యవధిలో అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో అర్హులైన కుటుంబాల వివరాలను నమోదు చేస్తామని వెల్లడించారు.

లికుటుంబానికి ఒకరికి రూ.5 లక్షల బీమా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. సాధారణంగా కుటుంబాన్ని పోషించే సంపాదనపరుడికి ప్రాధాన్యం ఉంటుందని, ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించేవారు ఉన్నట్లయితే వారిలో ఎవరికి బీమా వర్తింపజేయాలనేది కుటుంబమే నిర్ణయించుకోవాలని సూచించారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో ఆయన లేదా ఆమె ఎంపిక చేసుకున్న నామినీలకు రూ.5 లక్షల పరిహారం అందుతుందని వివరించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉందని, వారికి ఎంతెంత వాటా కేటాయించాలనేది బీమా పొందే వ్యక్తి నిర్ణయించుకోవచ్చని తెలిపారు.

18 నుంచి 59 ఏళ్లలోపు వారికి అర్హత

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేసుకునే సమయానికి 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారు ఈ పథకానికి అర్హులని కలెక్టర్ వెల్లడించారు. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు అర్హత పరిధిలోకి వస్తారని తెలిపారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులోని పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారని, అందులో పుట్టిన సంవత్సరం మాత్రమే ఉంటే సంబంధిత సంవత్సరం జూలై 1వ తేదీని పుట్టిన తేదీగా పరిగణిస్తారని వివరించారు. ఆధార్‌లో పుట్టిన తేదీ తప్పుగా నమోదై ఉంటే ముందుగా గుర్తింపు పొందిన ఆధార్ కేంద్రంలో సరిచేసుకోవాలని సూచించారు. గతంలో నిర్వహించిన సీఏ్ సర్వే ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

క్లస్టర్లవారీగా నెల రోజుల పాటు శిబిరాలు

జిల్లా, మండల స్థాయిలో ఎంపిక చేసిన గ్రామాల్లో శుక్రవారం నమోదు ప్రక్రియ ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. మూడు, నాలుగు గ్రామ పంచాయతీలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు విడతలవారీగా శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన వార్డుల పరిధిలో క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి అదనపు శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర బలహీన వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

శనివారం వరకు కరీంనగర్ జిల్లాలో 30,931 దరఖాస్తులకు

సంబంధించి వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. శిబిరాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ఆహార భద్రత కార్డు హౌస్ హోల్డ్స్ 3,49,125
ఉన్నాయని తెలిపారు.

రేషన్ కార్డు, ఆధార్ తప్పనిసరి వివరాలు

శిబిరాలకు వచ్చే అర్హులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు అందుబాటులో ఉంటే దానితో పాటు మొబైల్ ఫోన్ నంబర్ తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణలో జారీ చేసిన రేషన్ కార్డుల ఆధారంగా కుటుంబ వివరాలను సేకరిస్తామని, ఒక రేషన్ కార్డుపై ఒక దరఖాస్తుకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు ఫారం నంబరుగా పరిగణిస్తారని వివరించారు. రేషన్ కార్డు ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కుటుంబాలు తమకు కేటాయించిన ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణంలో ఆ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన తెలంగాణ రేషన్ కార్డుదారులు కూడా తమకు సమీపంలోని శిబిరంలో నమోదు చేసుకోవచ్చని, వారి వివరాలను స్వస్థల జిల్లాలోని అధికారుల ద్వారా పరిశీలిస్తామని తెలిపారు.

ఇతర బీమా పథకాల లబ్ధిదారులకూ అవకాశం

రైతు బీమా, చేనేత బీమా, బీడీ కార్మికుల బీమా, నిర్మాణ రంగ కార్మికుల బీమా వంటి ఇతర ప్రభుత్వ బీమా పథకాల పరిధిలో ఉన్నవారు కూడా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఇతర బీమా పథకాల ద్వారా పొందుతున్న సౌకర్యాల వివరాలను కూడా నమోదు సమయంలో తెలియజేయాలని సూచించారు. ఇతర బీమా పథకాలలో సభ్యత్వం ఉన్న కారణంగా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోరని తెలిపారు.

నామినీల ఎంపికలో స్పష్టత అవసరం

బీమా పొందే వ్యక్తి ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి నామినీ పేరు, బీమా పొందే వ్యక్తితో ఉన్న సంబంధం, వయస్సు లేదా పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఒక్కొక్కరికి ఎంత శాతం పరిహారం అందించాలనేది ముందుగానే నిర్ణయించి నమోదు చేయాలని, అన్ని నామినీలకు కేటాయించిన వాటా కలిపి 100 శాతం ఉండాలని వివరించారు. నామినీలలో ఎవరైనా 18 ఏళ్లలోపు మైనర్లు ఉంటే వారి తరఫున పరిహారం స్వీకరించేందుకు ఒక వయోజన వ్యక్తిని అపాయింటీగా నమోదు చేయాలని తెలిపారు. అపాయింటీ కుటుంబ సభ్యుడే అయి ఉండాలనే నిబంధన లేదని పేర్కొన్నారు.

వివరాలు పరిశీలించాకే ఆన్‌లైన్ నమోదు

నమోదు సమయంలో కుటుంబ సభ్యులు, బీమా పొందే వ్యక్తి, నామినీల వివరాలను జాగ్రత్తగా సేకరించి ఎలాంటి తప్పులు, పునరావృత నమోదు లేకుండా ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. శిబిరాల్లో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించి జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ లేదా వార్డు వివరాలతో పాటు శిబిరం నిర్వహించిన తేదీని నమోదు చేయాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి వరుస సంఖ్య కేటాయించి, బీమా క్లెయిమ్‌కు సంబంధించిన లావాదేవీ ఐడీ, రేషన్ కార్డు నంబర్, బీమా పొందే వ్యక్తి పూర్తి పేరు, నామినీల వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. వివరాలను దరఖాస్తుదారులకు పూర్తిగా చదివి వినిపించి, వారి అంగీకారం తీసుకున్న తర్వాతే ఆన్‌లైన్‌లో సమర్పిస్తామని తెలిపారు. నమోదు విజయవంతమైన అనంతరం ట్రాన్సాక్షన్ ఐడీతో కూడిన సమాచారం మొబైల్‌కు ఎస్ఎంఎస్ రూపంలో పంపిస్తామని వెల్లడించారు.

శిబిరాల్లో భౌతిక దరఖాస్తులు స్వీకరించడం, రశీదులు జారీ చేయడం ఉండదని, అయితే కౌంటర్ రిజిస్టర్‌లో సంబంధిత వివరాలు నమోదు చేసి దరఖాస్తుదారుడి సంతకం తీసుకుంటామని స్పష్టం చేశారు. నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలు, వివరాల్లో తేడాలు, సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి శిబిరంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ లేదా బాధ్యతాయుత అధికారిని ఏర్పాటు చేయాలని సూచించారు. పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో సమీక్షించి, అవసరమైన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వివరాల్లో సమస్యలు ఉన్నంత మాత్రాన ఏ కుటుంబాన్నీ సరైన మార్గదర్శకత్వం ఇవ్వకుండా శిబిరం నుంచి వెనక్కి పంపకూడదని స్పష్టం చేశారు.

ప్రతి అర్హత గల కుటుంబానికీ అవకాశం కల్పిస్తాం

ప్రస్తుతం రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాల నమోదుకు ఆన్‌లైన్‌లో ప్రత్యేక అవకాశం అందుబాటులోకి వచ్చిన వెంటనే వారి వివరాలను కూడా స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. శిబిరాలకు వచ్చే వారికి అవసరమైన వసతులు, కూర్చునే సౌకర్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని జిల్లాలో సమర్థంగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ సమీపంలోని నమోదు శిబిరాలకు అవసరమైన పత్రాలతో హాజరై వివరాలను నమోదు చేసుకోవాలని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు.

సేవే పరమావధిగా జయన్న ఫౌండేషన్..

చెల్పూరుకు 'వైకుంఠ రథం' బహూకరణ!

గతంలో సిర్సపల్లిలో ఉచిత వాటర్ ప్లాంట్.. తాజాగా చెల్పూరు పంచాయతీకి వైకుంఠ రథం అందజేత

గ్రామంలో రూ.3 కే శుద్ధజలం అందించే 2,000 లీటర్ల మినరల్ వాటర్ ప్లాంట్, కూల్ వాటర్ ఏర్పాటుకు హామీ

కన్నకొడుకులు కాదన్న వృద్ధుడికి కొడుకై కంటి ఆపరేషన్ చేయించిన వైనం.. సభలో భావోద్వేగం.



హుజూరాబాద్ మానేటి న్యూస్ ప్రతినిధి నవంబర్ 21/

పదవులు, ప్రచారాలకు అతీతంగా సేవే లక్ష్యంగా, ప్రజల అవసరమే ప్రాధాన్యంగా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ జయన్న ఫౌండేషన్ హుజూరాబాద్ ప్రాంతంలో తనదైన గుర్తింపు సంపాదించుకుంటోంది. ఇందులో భాగంగా గతంలో సిర్సపల్లి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకురాగా, తాజాగా శనివారం హుజూరాబాద్ మండలం చెల్పూరు గ్రామపంచాయతీకి నూతన వైకుంఠ రథాన్ని బహూకరించారు. ఫౌండేషన్ అధినేతలు గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డి దంపతులు గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరికి రథం తాళాలను అందజేశారు.

అవసరాలకు అనుగుణంగా విస్తరిస్తున్న సేవలు:

వాటర్ ప్లాంట్‌తో తాగునీటి సమస్యకు పరిష్కారం.. వైకుంఠ రథంతో అంత్యక్రియలకు అండగా నిలుస్తూ జయన్న ఫౌండేషన్ సామాజిక సేవలో కొత్త ఒరవడికి నాంది పలుకుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. "అధికారం ఉన్నా లేకపోయినా సమాజ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్నాం.. ఎన్నికల వరకే రాజకీయాలు, ఆ తర్వాత కన్నతల్లి లాంటి గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. క్రీడల్లో పతకాలు సాధించి, నేడు ప్రజాసేవలోకి వచ్చి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన వంతడుపుల కస్తూరిని ప్రత్యేకంగా అభినందించారు. చెల్పూరు గ్రామంతో తనకు మొదటి నుండి విడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేసుకుంటూ, గ్రామపంచాయతీ స్థలం కేటాయిస్తే గంటకు 2,000 లీటర్ల సామర్థ్యం గల అత్యాధునిక ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను సొంత నిధులతో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రెండేళ్ల పాటు ప్లాంట్ నిర్వహణ బాధ్యతను తామే తీసుకుని, పేదలకు భారంగా కాకుండా కేవలం రూ. 3 కే శుద్ధజలం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గ్రామంలో జరిగే శుభకార్యాలకు పేద, ధనిక తేడా లేకుండా అందరికీ చల్లటి నీరు అందుబాటులో ఉండేందుకు కూల్ వాటర్ ప్లాంట్, 50 వాటర్ క్యాన్లను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు.

పేదల కళ్లలో వెలుగులు.. సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్:

జయన్న ఫౌండేషన్ సేవలను వివరిస్తూ.. శంకర ఐ హాస్పిటల్ సహకారంతో మండలవ్యాప్తంగా 7,000 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, చెల్పూరులో 100 మందితో సహా మొత్తం 1,300 మందికి పైగా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. రోగులకు రవాణా, భోజనం, వసతితో పాటు ఆపరేషన్ అనంతరం రెండు నెలల పాటు ఉచిత మందులు అందించామన్నారు. కాట్రపల్లిలో ఇద్దరు కొడుకులు ఉన్నా ఆదరణ కరువై కంటి ఆపరేషన్‌కు నోచుకోని ఓ వృద్ధుడికి, తానే స్వయంగా కొడుకుగా సంతకం చేసి ఆపరేషన్ చేయించిన విషయాన్ని గుర్తు చేసుకోగా సభలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. అలాగే ఎరుకలగూడెంకు చెందిన ఓ యువతికి ఆపరేషన్ అనంతరం నరాల సమస్య తలెత్తితే రూ. 25 వేల విలువైన ఇంజెక్షన్లు ఇప్పించి ప్రాణాలు కాపాడిన ఘటనను వివరించారు. ఒక కంటికి ఆపరేషన్ పూర్తయిన వారికి రెండో కంటికి కూడా త్వరలోనే ఆపరేషన్ చేయిస్తామని, రాబోయే వారం రోజుల్లో చెల్పూరులో మరోసారి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

ఆదివారం ఉదయం 10 గంటలకు రాంపూర్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి గ్రామస్తులందరూ తరలిరావాలని కోరారు. అవసరమైన చోట సహాయం అందించడం, గ్రామాలకు ఉపయోగపడే వసతులు కల్పించడం వంటి కార్యక్రమాలతో జైపాల్ రెడ్డి, సరిత దంపతులు సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారని పలువురు ప్రశంసించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఫౌండేషన్ ముందుకు సాగుతోంది. అనంతరం గ్రామ పాలకవర్గం, గ్రామస్తులు జైపాల్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తొలిసారిగా భారత్ పర్యటనకు నేపాల్ ప్రధాని బాలేంద్ర షా..

ప్రధాని మోదీతో కీలక భేటీ..!

(మొదటి పేజీ తరువాయి..)

భారత్-నేపాల్ మధ్య విమాన, రైల్వే కనెక్టివిటీకి ప్రాధాన్యత!

ఈ పర్యటనలో రవాణా అనుసంధానానికి సంబంధించిన అంశాలు కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా నేపాల్‌కు అదనపు విమాన మార్గాలను కల్పించాలన్న దీర్ఘకాలిక ప్రతిపాదనపై చర్చలు జరిగే అవకాశం ఉంది. మహేంద్రనగర్, భైరహవా ప్రాంతాల మీదుగా భారత గగనతలాన్ని ఉపయోగించుకుని విమాన రాకపోకలు సాగించే మార్గాల కోసం నేపాల్ చాలాకాలంగా ప్రయత్నిస్తోంది. ఈ ప్రతిపాదనకు సంబంధించి భారత్‌తో చర్చలు జరపాలని నేపాల్ భావిస్తోంది. అలాగే అయోధ్య-జనక్‌పూర్ మధ్య నేరుగా రైల్వే అనుసంధానం, సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు కూడా చర్చల్లో ప్రాధాన్యత పొందనున్నాయి. రెండు దేశాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడితే వాణిజ్యం, పర్యాటకం, ప్రజల రాకపోకలకు మరింత ఊతం లభించనుంది.

నేపాల్‌కు ఆర్థిక సహకారం.. వరద పునర్నిర్మాణంపై చర్చలు

ఇటీవల నేపాల్‌లో సంభవించిన భారీ వరదల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లింది. రోడ్లు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు, వ్యవసాయ భూములు, నివాస ప్రాంతాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల పునర్నిర్మాణానికి భారత్ అందించగల సహకారం కూడా ఇరు దేశాల చర్చల్లో కీలక అంశంగా ఉండనుంది. నేపాల్‌కు ఆర్థిక సహాయ ప్యాకేజీ, అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు, కొత్త మౌలిక సదుపాయాల నిర్మాణం వంటి అంశాలపై ఇరు దేశాలు చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ నేపాల్‌కు ప్రధాన అభివృద్ధి భాగస్వామిగా కొనసాగుతోంది. ఇంధనం, జలవనరులు, విద్యుత్ సరఫరా, రహదారులు, రైల్వేలు వంటి రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం ఉంది.

34 మంది అధికారుల బృందంతో బాలేంద్ర షా పర్యటన

నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో పాటు 34 మంది సభ్యులతో కూడిన అధికారిక ప్రతినిధి బృందం భారత్‌కు రానుంది. ఈ బృందంలో నేపాల్ ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లే, విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్, ప్రధానమంత్రి ప్రధాన సలహాదారు కుమార్ బ్యాంజన్కర్ తదితరులు ఉంటారు. వీరితో పాటు నేపాల్‌కు చెందిన వ్యాపారవేత్తలతో కూడిన మరో 52 మంది ప్రతినిధుల బృందం కూడా భారత్‌లో పర్యటించనుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడి అవకాశాలను పెంచుకోవడంలో ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

బాలేంద్ర షా పర్యటన షెడ్యూల్ ఇదే..!

-- మధ్యాహ్నం నేపాల్ నుంచి న్యూఢిల్లీకి బయలుదేరనున్న బాలేంద్ర షా.

-- మధ్యాహ్నం 3:15 గంటలకు ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నారు.

-- సాయంత్రం 6 గంటలకు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశం కానున్నారు.

నవంబర్ 23, సోమవారం:

-- ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో అధికారిక స్వాగత కార్యక్రమం, గౌరవ వందనం.

-- ఉదయం 10:40 గంటలకు రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీకి నివాళులర్పించనున్నారు.

-- ఉదయం 11 గంటలకు హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు.

-- మధ్యాహ్నం 12:25 గంటలకు ఒప్పందాలు, అవగాహన పత్రాల మార్పిడి, సంయుక్త మీడియా సమావేశం.

-- మధ్యాహ్నం 3:15 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ.

-- అనంతరం నేపాల్‌కు తిరుగు ప్రయాణం.

భారత్-నేపాల్ సంబంధాల్లో కొత్త అధ్యాయం?

భారత్, నేపాల్ మధ్య సంబంధాలకు శతాబ్దాల చరిత్ర ఉంది. భౌగోళికంగా పొరుగు దేశాలైన ఈ రెండు దేశాల మధ్య చారిత్రక, సాంస్కృతిక, మతపరమైన, ప్రజా సంబంధాలు బలంగా ఉన్నాయి. నేపాల్‌కు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వాములో ఒకటిగా ఉండటంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక భాగస్వామిగా కొనసాగుతోంది. అయితే గత కొంతకాలంగా సరిహద్దు వివాదాలు, వాణిజ్య సమస్యలు, విమానయాన మార్గాలు వంటి కొన్ని అంశాలపై ఇరు దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు కూడా ఉన్నాయి. వీటిపై నిర్మాణాత్మక చర్చలు జరగడం ద్వారా సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనే అవకాశం ఉంది.

భారత్ అనుసరిస్తున్న 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో నేపాల్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ఉన్నతస్థాయి సమావేశాల సంప్రదాయాన్ని కొనసాగించడంతో పాటు పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొంది.

మొత్తంగా చూస్తే.. నేపాల్ ప్రధాని బాలేంద్ర షా తొలి భారత్ పర్యటన కేవలం దౌత్యపరమైన మర్యాదలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆర్థిక, వాణిజ్య, ఇంధన, రవాణా రంగాల్లో కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ప్రధాని మోదీతో జరిగే చర్చలు, కుదిరే ఒప్పందాలు ఇరు దేశాల భవిష్యత్ సంబంధాల దిశను నిర్దేశించనున్నాయి. పొరుగు దేశాలుగా ఉన్న భారత్, నేపాల్ మధ్య స్నేహబంధం మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.



ఇటలీ నేత వోట్ చోర్ నినాదంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి,

(మొదటి పేజీ తరువాయి..)

భారత్ సమ్మిట్‌లో జియాకోమో ఫిలిబెక్ నినాదం ఈ నవంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమిట్‌లో పాల్గొన్న ఇటలీకి చెందిన పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ ప్రధాన కార్యదర్శి జియాకోమో ఫిలిబెక్ 'వోట్ చోర్, గద్దీ ఛోడ్' నినాదం ఇచ్చారు. ఆయన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రులు, ఇతర దీజీపీ నేతలు కాంగ్రెస్‌పై ఎదురుదాడి చేశారని తెలిసిందే. భారత్‌లో ప్రజాస్వామ్యంపై ఆందోళన వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇలాంటి సభలు, సదస్సులు, శిఖరాగ్ర సమావేశాలు అంతర్జాతీయ స్థాయిలో తీవ్రమైన సవాళ్లపై ఫోకస్ పెంచుతాయన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని, దాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఉత్తమ మార్గం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడటమేనని ఫిలిబెక్ అన్నారు. కాంగ్రెస్, ప్రపంచంలోని అనేక ఇతర మిత్రులతో కలిసి తాము ప్రగతిశీల కూటమిలో భాగమని ఫిలిబెక్ స్పష్టం చేశారు. ఈ కూటమి సామాజిక న్యాయం, వాతావరణ న్యాయం, మానవ హక్కులు, నిజమైన ప్రజాస్వామ్యం వంటి విలువలను నమ్ముతుందని పేర్కొన్నారు. అవినీతి, నియంత పాలన కంటే నిజమైన ప్రజాస్వామ్యం అవసరమని చెప్పారు.

జియాకోమో ఫిలిబెక్ హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమ్మిట్‌లో 'వోట్ చోర్, గద్దీ ఛోడ్' అనే నినాదాన్ని ఇచ్చారు. ఆయన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు కాంగ్రెస్‌పై ఎదురుదాడి చేశారు.

కరీంనగర్‌లో వైద్యం ఖరీదైందా? రోగి ప్రాణం కంటే డబ్బే ముఖ్యమైందా?

(మొదటి పేజీ తరువాయి..)

ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందాల్సిన రోగుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలి. ఒక ఆసుపత్రి నుంచి మరో ఆసుపత్రికి, అక్కడి నుంచి మరో ప్రైవేట్ ఆసుపత్రికి రోగులను పంపడం వెనుక ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో పరిశీలించాలి. మందులు, స్కానింగ్‌లు, ల్యాబ్ పరీక్షల పేరుతో వసూలు చేస్తున్న మొత్తాలకు సరైన బిల్లులు ఇస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేయాలి. వైద్యుల అర్హతలు, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అందుబాటులో ఉన్న సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి. ఉత్తర తెలంగాణలో ప్రైవేట్ వైద్య ఖర్చుల భారం విషయంలో కరీంనగర్ పరిస్థితి ఏమిటో అధికారిక గణాంకాలతో తేల్చాల్సిన అవసరం ఉంది. కరీంనగర్ మొదటి స్థానంలో ఉందనే వాదనకు ఆధారాలు బయటపెట్టాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది. ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకుండా ఆసుపత్రుల యాజమాన్యాలకే అధికారులు వత్తాసు పలుకుతున్నారనే అనుమానం కలగకుండా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి ఆసుపత్రిలో చికిత్స ఖర్చుల పట్టికను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలి. రోగికి ముందుగానే అంచనా ఖర్చు తెలియజేసి, ప్రతి రూపాయికీ రసీదు ఇవ్వడం తప్పనిసరి చేయాలి. తప్పులు నిర్ధారణ అయితే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రోగి కష్టాన్ని వ్యాపారంగా మార్చుకునే వారిపై చర్యలు ఎప్పుడు? పేదవాడికి అందుబాటు ధరలో వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత కాదా?. ఆలోచించాలి.

మంత్రి పేషీ పేరుతో ఉద్యోగాల దందా..

నలుగురి వద్ద రూ.50 లక్షలు వసూలు చేసిన నకిలీ ఓఎస్డీ!



తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఓఎస్డీగా చెప్పుకుంటూ కొలుగూరి రవికిరణ్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి రూ.50 లక్షలు వసూలు చేశాడు. హైదరాబాద్: తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఓఎస్డీ (ఔరా)గా చలామణి అవుతూ జాబ్ కోసం చూస్తున్న నిరుద్యోగులను మోసం చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. మంత్రి ఓఎస్డీగా అవతారమెత్తిన కొలుగూరి రవికిరణ్ అనే చీటర్, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి ఏకంగా రూ.50.87 లక్షలు కాజేశాడు. ఈ వ్యవహారంపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నకిలీ ఓఎస్డీ ఐడీ కార్డులు, నకిలీ ప్రభుత్వ నియామక ఉత్తర్వులను సృష్టించి నిందితుడు నిరుద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులను బురిడీ కొట్టించాడు. అంతేకాకుండా, అసలైన ప్రభుత్వ వెబ్‌సైట్లను పోలిన నకిలీ పోర్టల్స్‌ను రూపొందించి నిరుద్యోగులకు పూర్తి నమ్మకం కలిగించాడు. టీచర్, మున్సిపల్ అటెండర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, రికార్డ్ అసిస్టెంట్ వంటి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మొత్తం నలుగురు బాధితుల నుంచి రూ.50.87 లక్షలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు.మోసపోయిన బాధితులు నేరుగా మంత్రి కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం బట్టబయలైంది. నిందితుడు సృష్టించిన నకిలీ వెబ్‌సైట్లు, డిజిటల్ ఆధారాలు, బ్యాంకు లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని అధికారులు పోలీసులను కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

Publisher dy Maneti Ashok Reddy, published on MaaNeti News, From, TELANGANA - www.maaneti.in/ - Reg- TGTEL/25/A1819 - Printing by SREE SESHA SAI ENTERPRISES, LOT NO. 98/PART 1, CO-OPERATIVE INDUSTRIAL ESTATE PHASE-II, GANDHI NAGAR, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, - 500037.